18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
మంగళవారం 15 అక్టోబరు 2024 పేజీలు 8



# ప్రజలకు అవసరమైన వసతులు కల్పించాలి

ఆలకూరపాడు పునరావాస కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

8లో...



# 'పల్లెలకు పండగొచ్చింది'

లోపలి పేజీల్లో...

జిల్లా వ్యాప్తంగా వారం రోజులు పండగ వాతావరణం - 'పల్లె పండగ'తో అభివృద్ధి పరుగులు

గ్రామాల ప్రగతి లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన - అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## భారీ వర్షాలతో 'అలర్ట్'

నేడు విద్యా సంస్థలకు సెలవు ప్రకటన

మరో నాలుగు రోజులు జాగ్రత్తగా ఉండాలి

ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు

తీరంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని విద్యాసంస్థలకు మంగళవారం కూడా సెలవు ఇస్తున్నట్లు తెలిపారు. అత్యవసరమైతే తప్ప రాబోయే నాలుగు రోజుల పాటు ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. వర్షాల ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, మండలాల స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్



నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలను వివరించి, వాటిని అమలు చేసేందుకు తీసుకోవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. భారీ వర్షాల దృష్ట్యా మరో నాలుగు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా

మిగతా 3లో

## మద్యం షాపులకు ముగిసిన లాటరీ ప్రక్రియ

లాటరీ విధానంలో లబ్ధిదారులు ఎంపిక

171 మందిలో 15 మంది మహిళలు

ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో రెండు కౌంటర్ల ద్వారా డ్రా ప్రక్రియ పూర్తి

బుధవారం నుంచి మద్యం దుకాణాలు ప్రారంభం

పారదర్శకంగా మద్యం షాపులు కేటాయింపు: కలెక్టర్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో మద్యం షాపులు కేటాయింపు ప్రక్రియ ముగిసింది. జిల్లాలోని 171 మద్యం షాపుల కోసం 3466 దరఖాస్తులు రావడంతో అధికారులు సోమవారం లాటరీ విధానంలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఒంగోలులోని అంబేద్కర్ భవనంలో ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు కౌంటర్ల ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేశారు. కలెక్టర్ నేతృత్వంలోని కౌంటర్ -1 లో ఒంగోలు, చీమకుర్తి, శింగరాయకొండ, పొదిలి ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలోని 80 షాపులకు, జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో కౌంటర్ -2లో దర్శి, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, కంభం, యర్రగొండపాలెం స్టేషన్ల పరిధిలోని 91 షాపులకు లాటరీ నిర్వహించారు.


జోరున వర్షం కురుస్తున్నప్పటికీ ఈ ప్రక్రియకు, వచ్చిన దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉదయం 8 గంటలకు మొదటి డ్రా తీయడంతో ప్రారంభమైన ఈ

మిగతా 3లో





## జిల్లాలో ఎడతెరపి లేని వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ జె.వెంకటమురళి



## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచన



బాపట్ల, మేజర్‌న్యూస్: అల్పపీడన ప్రభావ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సూచించారు. తీర ప్రాంత, లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అన్నారు. మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్ళవద్దని అన్నారు.మరో రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని చెప్పారు. బాపట్ల నియోజ కవర్గంలో అనేక చోట్ల పిడుగుల ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. భారీ వర్షాలకు ఇబ్బందులు తలెత్తే ప్రాంతాల్లో ప్రజలకు సహాయక చర్య లు చేపట్టే విధంగా సంబంధిత అధికారులతో చర్చిం చడం జరిగిందని నరేంద్ర వర్మ అన్నారు. అన్ని విధాల ప్రజలను ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు.

## భారీ వర్షాలకు ప్రజలను అప్రమత్తం చేస్తున్న కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తుఫాను కారణంగా బాపట్ల పురపాలక సంఘం పరిధిలోని దిగువ ప్రాంత కాలనీలైన శారదా పూరి కాలనీ, వెన్నెలకంటి నగర్, రాజీవ్ గాంధీ కాలనీ, ఇందిరా నగర్ పరిసర ప్రాంతాలలో ముని సిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు. తుఫాన్ హెచ్చరికల దృష్ట్యా ఎక్కడ కూడా నీరు నిల్వ లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. నీరు నిల్వలు వున్నచోట వ్యాధులు ప్రభల కుండా యాంటి లార్వాల్ పిచికారి చేయాలన్నారు. తుఫాన్ తీవ్రమైతే పునరావాస కేంద్రాలకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఏ ఇ లు ఉమామహేశ్వరరావు, ప్రసాదరావు, సెక్రెటరీలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య విషయంలో అలసత్వం వద్దు: జి రఘునాథరెడ్డి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కార్యాలయము నందు పారిశుధ్య విభాగ సిబ్బంది హాజరు పట్టీని సోమవారం కమిషనర్ జి.రఘునాథ రెడ్డి తనిఖీ చేసారు. పట్టణంలో ఎక్కడ కూడా పారిశుధ్యం విషయంలో అలసత్వం వహించాకూడదన్నారు. ప్రధాన డ్రైనేజీ లు, వార్డులలోని డ్రైనేజీలలో పూడికతీత పనులు నిత్యం చేపట్టాలన్నారు. వార్డులలో తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థాలను తప్పనిసరిగా వేరు చేయాలన్నారు. దోమల నివారణకు వార్డులలో ప్రతిరోజు ఫాగ్గింగ్ తప్పక నిర్వహించాలన్నారు. దిగువ ప్రాంతాల్లో అధికంగా నీరు నిలిచిపోయే దగ్గర యాంటి లార్వాల్ యాక్టివిటీస్ చేపట్టాలని అన్నారు. పారిశుధ్య కార్మికుల సమస్యలు అడిగి వాటిని త్వరలోనే పరిష్కరిస్తాను అన్నారు.

# ప్రతి అర్జీకి పరిష్కార మార్గంతో బాధితులకు న్యాయం చేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: స్మశాన భూములు లేని ఎస్సీ, ఎస్టీ కాలనీలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలపై వినతి పత్రాలను అందించారు. న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు. తన పరిధిలోని వాటికి కలెక్టర్ అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. సమాజంలో అన్నింటిలోనూ వెనుకబడిన ఎస్సీ, ఎస్టీలను గుర్తించి వారి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ చెప్పారు. గ్రీవెన్స్ లో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ప్రతి అర్జీకి పరిష్కార మార్గం చూపి బాధితులకు న్యాయం చేయాలన్నారు. పి జి ఆర్ ఎస్ పై అధిక ప్రాధాన్యత చూపాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. నేటికీ ఆధార్ కార్డ్ లేని ఎస్టీలను గుర్తించి తక్షణమే ఆధార్ కార్డు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో పి గ్లోరియా, ఉప కలెక్టర్ లక్ష్మీకుమారి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ నిర్వహించిన ఎస్పీ 29 అర్జీలు స్వీకరణ



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజల చట్టపరమైన సమస్యలు పరిష్కరించడానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి అక్టోబర్ 14న సోమవారం నాడు నిర్వహించారు. కుటుంబ సమస్యలు, అత్తారింటి వేధింపులు, ఆర్థిక మోసాలు, భూ వివాదాలు ఇతర పలు రకాల సమస్యలను చెప్పుకోవడానికి అర్జీదారులు జిల్లా నలుమూలల నుండి ఎస్పీ నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎస్పీ వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలు సుకొని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. వెంటనే సం బంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి అర్జీలను వేగవంతంగా విచారించి చట్ట పరిధిలో నిర్ణిత గడువులోగా పరిష్క రించాలన్నారు. అర్జీ దారుల సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని పోలీస్ అధికారులను ఆదేశిం చారు. అర్జీల పై చట్ట ప్రకారం విచారణ జరిపి, త్వరి తగతిన సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ ప్రజలకు భరోసా కల్పించారు. సోమవారం ఎస్పీ నిర్వ హించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమానికి మొత్తం 29 అర్జీలు వచ్చాయి. బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయు లు, సిఐ యు. శ్రీనివాసులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తుఫాన్ హెచ్చరికలతో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు



రేపల్లె, మేజర్‌న్యూస్: తుఫాను హెచ్చరికల నేపథ్యంలో డివిజనల్ పరిధిలో ప్రతి మండలంలో కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేస్తున్నట్లు రెవెన్యూ డివిజనల్ అధికారిణి ఎన్ రామలక్ష్మి తెలిపారు. సోమవారం ఆర్డీవో మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని మండలాల్లో ముంపు ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా ప్రజల సౌకర్యార్థం డివిజన్ కార్యాలయం నందు మండల తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. డివిజన్ పరిధిలో ప్రజలు ఏదైనా తక్షణ సహాయం పొందు నిమిత్తం కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో 08648 293795, అమర్తునూరు తాసిల్దార్ కార్యాలయం 90322 88125, భట్టిప్రోలు తాసిల్దార్ కార్యాలయం 833 1913 995, చెరుకుపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం 720 73 96 800, కొల్లూరు మండల తహశీల్దార్ కార్యాలయం 7794 89 4544,నగరం మండల తాసిల్దార్ కార్యాలయం 9676 42 9878, నిజాంపట్నం మండల తాసిల్దార్ కార్యాలయం 70364 56786, రేపల్లె మండల తాసిల్దార్ కార్యాలయం 95053 22959, చుండూరు మండల తాసిల్దార్ కార్యాలయం 6281216437, వేమూరు మండల తాసిల్దార్ కార్యాలయం 789 39 29 411, నెంబర్లను సంప్రదించి సేవలను పొందాలని ఆర్డీవో తెలిపారు.

# పల్లెల్లో ప్రగతి సాధించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: శివ ప్రసాద్



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపి ప్రగతి సాధించటమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం పల్లె పండగ వారోత్సవంలో భాగంగా చెరుకుపల్లిలోని ఆదర్శ్ నగర్ కు వెళ్లే రహదారికు 20 లక్షల ఎనర్జీ ఎస్ గ్రాండ్ తో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రం మొత్తం పల్లె పండగ వారోత్సవాలతో గ్రామాలలోపండగ వాతావరణం నెలకొంది. పల్లెల్లోని అంతర్గత రోడ్లను అభివృద్ధి పరచడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి, ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని, తహసిల్దార్ సిహెచ్ పద్మావతి టిడిపి నాయకులు మల్లాది రామకృష్ణ, ఎం ఆర్ కె మూర్తి, దివి రాంబాబు, నాగుల పున్నారావు, కందుల వెంకటేశ్వరరావు, విస్సం శెట్టి శ్రీనివాసరావు, దివి శ్రీనివాసరావు, ఏనుగుల కోటేశ్వరరావు, సొంటి కోటయ్య, ఈ ఊరి దుర్గాప్రసాద్, రావూరి అప్పయ్య, వెన్న కోటి రామారావు, పంచాయతీ కార్యదర్శి విజయబాబు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంపై నేటి యువత పట్టు సాధించాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సాంకేతిక పరిజ్ఞానం పై నేటి యువత పట్టు సాధించాలని మాజీ ఎమ్మెల్సీ అన్నం ప్రతిభాకర్ అన్నారు. బాపట్ల పట్టణం కాకుమానువారి పాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలివేట్ ఏఐ స్మార్ట్ ట్యూషన్స్ ను సోమవారం అన్నం సతీష్ ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం పై నేటి యువతకు ఎంతో శిక్షణ అవసరమని విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ కల్పించేందుకు బాపట్ల కేంద్రంగా స్టేషన్స్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఐటీ రంగంలో దశాబ్దన్నార కాలం అనుభవం కలిగిన నిపుణుల పర్యవేక్షణలో ఎలివేట్ ఏఐ, కెనడా వారు రూపొందించిన సాఫ్ట్వేర్ ద్వారా విద్యార్థులకు చదువును పర్యవేక్షించి తగిన ప్రణాళికలతో వారిని మెరుగుపరిచేందుకు ఇటువంటి శిక్షణా కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యా ర్థులు సద్వినియోగం చేసుకొని సాంకేతిక పరిజ్ఞానంపై మరింత త నైపుణ్యం పెంచుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎలివెట్ ఏఐ, స్మార్ట్ ట్యూషన్స్ అధినేత దండే యజ్ఞనారాయణ, కాపు సేవా సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు, గోపాలం రఘుపతి, సింగంశెట్టి రమేష్, మాన వతా సంస్థ బాపట్ల డైరెక్టర్ వంకాయలపాటి హరిబాబు, లక్కాకుల వెంకటరావు, గణేశుల శివరామకృష్ణ పాల్గొన్నారు.

## శివప్రసాద్‌కు భారీ స్వాగతం పలికిన పున్నారావు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: పల్లె పండగ వారోత్సవంలో భాగంగా చెరుకుపల్లి గ్రామంలోని ఆదర్శ్ కాలనీకు ఎనర్జీస్ గ్రాండ్ నుండి 20 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ కోసం అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్, కొత్తగా వచ్చిన రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి పాల్గొన్నారు. వారికి స్వాగతం పలుకుతూ చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు ఆధ్వర్యంలో భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, ఎం ఆర్ కె మూర్తి, దివి రాంబాబు, విస్సంశెట్టి శ్రీనివాసరావు, కందుల వెంకటేశ్వరరావు, సొంటి కోటయ్య, దివి శ్రీనివాసరావు, విన్న కోటి రామారావు, ఏనుగుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జాలాది 13వ, సాయి శ్రీహర్ష 14వ వర్ధంతి సభ



బాపట్ల, మేజర్‌న్యూస్: తెలుగు సినీ సాహిత్య జగత్తులో కొసరాజు తర్వాత జానపద గీతాలు రచించిన ప్రముఖ కవి జాలాది అని మర్రి మాల్యాద్రి రావు పేర్కొన్నారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన జాలాది, సాయి శ్రీహర్ష వర్ధంతి సభకు మాల్యాద్రి రావు అధ్యక్షత వహించారు. జాలాది 275 చిత్రాలలో 1500 పాటలు వరకు రచించారని అన్నారు. ఈ సభలో ఎం జాకాబ్ కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రేపల్లెలో టీడీపీపార్టీ విస్తృతస్థాయి సమావేశం

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్లు స్టాంపులు శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన నేడు మంగళవారం సా 3 గం"లకు రేపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తు న్నట్లు రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయం మేనేజర్ జీవీ నాగేశ్వరావు తెలి పారు. ఈ సమావేశం రేపల్లె పట్టణం లోని ఎంసీఏ హాల్ నందు జరుగు తుం దని, కావున మండల పార్టీ కార్యవర్గం, నియోజవర్గ అన్ని స్థాయి నాయకులు, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జ్‌లు, గ్రామ, వార్డ్ పార్టీ సభ్యులు తప్పక హాజరు కావలసిం దిగా కోరుచున్నట్లు ఆయన విజ్ఞప్తి చేశారు.

# 'పల్లెలకు పండగొచ్చింది'

-గ్రామాల ప్రగతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన
-పెట్లూరులో 'పల్లె పండుగ'ను ప్రారంభించిన మంత్రి డాక్టర్ స్వామి
-రూ.30లక్షల వ్యయంతో సిసి రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన

కొండేపి, మేజర్‌న్యూస్: గ్రామాల ప్రగతే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని సోమవారం నుంచి వారం రోజుల పాటు పండుగ వాతావరణంలో జరుపు కుంటున్నట్లు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. సోమవారం కొండపి మండలంలోని పెట్లూరు గ్రామంలో మంత్రి పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించి రూ.30లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్లు, సైడు కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 4 నెలల్లోనే రాష్ట్రంలో రూ.4500 కోట్లతో 30 వేల పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామాల ప్రగతే లక్ష్యంతో పల్లె పండుగ కార్యక్రమం కింద మంజూరైన పనులకు ఈ రోజు నుంచి వారం రోజుల పాటు శంకుస్థాపన కార్యక్రమాలు జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలోని అన్నీ గ్రామాల్లో పండుగ వాతావరణంలో చేపట్టనున్నట్లు వివరించారు. ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేయడం ఒక రికార్డని మంత్రి అన్నారు. గ్రామాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కొంత ఇబ్బందిగా ఉన్నప్పటికినీ ప్రతి నెలా 1న ఉద్యోగులకు జీతాలు, సామాజిక పెన్షన్లు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. దీపావళికి ఉచిత గ్యాస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ప్రకాశం జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అలాగే వ్యవసాయ కూలీలు, పశువుల కాపర్లు జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జోసఫ్‌కుమార్, హౌసింగ్ పిడి శ్రీనివాసప్రసాద్, డిపిఓ వెంకటనాయుడు, సర్పంచ్ ఏ.ఝాన్సీ రాణి, తహశీల్దార్ మురళి, ఎంపిడిఓ రామాంజనేయులు వివిధ శాఖల మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 'పల్లె పండుగ'తో అభివృద్ధి పరుగులు

- గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు, కాలువల నిర్మాణాలకు శ్రీకారం
- రూ.1.40 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- 'పల్లె పండుగ'లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గ్రామాలాభివృద్ధే లక్ష్యంగా పల్లె పండుగను నిర్వహిస్తున్నట్లు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలు మండల పరిధిలోని పలు గ్రామాల్లో 'పల్లె పండుగ' కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. గుండాయిపాలెం, దేవరంపాడు హరిజనవాడ, దేవరంపాడు గ్రామం, బొద్దులూరివారిపాలెం గ్రామాల నందు పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు పాల్గొని సుమారు కోటి 40లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ పంచాయతీ వారోత్సవాలకు పండుగ వాతావరణంలో జరగడం ఎంతో అభినందనీయం అన్నారు. పల్లె పండగ పేరుతో పంచాయతీ వారోత్సవాలలో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఆగస్టు 23న నిర్వహించిన గ్రామసభల్లో తీసుకున్న తీర్మానాలను అనుగుణంగా, రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు అక్టోబర్ 14 నుండి అక్టోబర్ 20 వరకు 'పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలు' ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమం ప్రజలను, ఎన్నికైన ప్రజా ప్రతినిధులను పరిపాలనా యంత్రాంగాన్ని గ్రామసభల్లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసే విధంగా ఉద్దేశించబడింది. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద ఏవైతే వర్క్స్ శాంక్షన్ అయ్యాయో అవి పల్లెపండుగ పేరుతో అనేక కార్యక్రమాలకు ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీల్లో భూమి పూజ చేసి ప్రారంభం అవుతాయన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో రూ 15 కోట్లులు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా సిమెంట్ రోడ్లు, డ్రైయిన్‌లు, గోకులాలు, ఉద్యాన పంటలు నీటి సంరక్షణ, వందరోజుల పని దినాలు ఏర్పాటు చేయడం ఈ పల్లె పండుగ ఉద్దేశం అన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో 'అలర్ట్'

**మొదటి పేజీ తరువాయి** తీరప్రాంత మండలాల అధికారులు పరిస్థితిని నిశితంగా గమనిస్తూ ఉండాలని ఆమె అన్నారు.

**గర్భిణులు, బాలింతలపై ప్రత్యేక దృష్టి**

మరో వారం రోజుల్లో ప్రసవించే అవకాశం ఉన్న మహిళలను ఆసుపత్రులలో చేర్పించాలని వైద్యాధికారులకు కలెక్టర్ చెప్పారు. చిన్నారులు, వికలాంగులు, వృద్ధులు, బాలింతలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలను తక్షణమే తుఫాను షెల్టర్ల కేంద్రాలకు, పునరావాస శిబిరాలకు తరలించాలని స్పష్టం చేశారు. ఆయా కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన వసతులు కల్పించడంతో పాటు రోగులకు అవసరమయ్యే మందులను కూడా అందించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పునరావాస శిబిరాలలో ఆశ్రయం పొందుతున్న వారికి అవసరమైన నిత్యావసరాలు అందించేలా తగిన మోతాదులో సరుకులను సమకూర్చి పెట్టుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు.

**మంగళవారం విద్యాసంస్థలకు సెలవు**

భారీ వర్షాల దృష్ట్యా మంగళవారం జిల్లాలోని అన్ని అంగనవాడీలు, పాఠశాలలు, కాలేజీలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఏవైనా సంక్షేమ హాస్టళ్ళు ప్రమాదకర స్థితిలో ఉంటే వాటిలో ఆశ్రయం పొందుతున్న విద్యార్థులను తక్షణమే ఇతర హాస్టల్లోకి, సమీపంలోని సురక్షిత భవనాల్లోకి తరలించాలని అధికారులకు ఆమె దిశ నిర్దేశం చేశారు.

**వివిధ స్థాయిలలో కంట్రోల్ రూములు**

ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 1077 టోల్ ఫ్రీ నెంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని చెప్పారు. డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలోనూ కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని ఆయా అధికారులను ఆదేశించారు. ఈ కంట్రోల్ రూమ్‌లో పనిచేసే సిబ్బంది అప్పటివరకు వచ్చిన ఫిర్యాదులు, వాటిని సంబంధిత శాఖల అధికారులకు తెలియజేసిన వివరాలతో ప్రతి గంటకు తనకు నివేదిక పంపించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## సోమలింగంకి ఎమ్మెల్యే బిఎన్ ఘన నివాళి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో అనారోగ్యం కారణంతో మరణించిన మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్తనపల్లి రామలింగం అన్న ముత్తనపల్లి సోమలింగం భౌతికయానికి సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ పూలమాల వేసి నివాళ్ళుర్పించారు. మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మండవ జయంత్‌బాబు, పార్టీ సీనియర్ నాయకులు మండవ రంగారావు, మండవ గోపి, చింతల శ్రీనివాసరావులు సోమలింగం భౌతికాయానికి పూలమాలలు వేసినివాళులర్పించారు.

## పోలీస్ స్టేషన్‌లో ఫోక్సో కేసు నమోదు?

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో బాలికపై అసభ్యంగా ప్రవర్తించి నందుకు కేసు నమోదు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుల కథనం మేరకు సీతారాంపురం గ్రామ పరిధిలోని కొష్టాలులో గల బీసీ కాలనీలో సుమారు 8సంవత్సరాల బాలికపై ఎడవల్లి హనుమంతరావుపై పోలీస్ స్టేషన్లో శనివారం బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. హనుమంతరావు పరారీలో ఉన్నట్లు తెలియచున్నది. ఘటనపై పోలీసులు ఫోక్సో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## మద్యం షాపులకు ముగిసిన లాటరీ ప్రక్రియ



**మొదటి పేజీ తరువాయి** లాటరీ ప్రక్రియ మధ్యాహ్నం 1.45 గంటలకు ముగిసింది. మొత్తం లాటరీ ప్రక్రియను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా వీడియో తీసి ఎల్.ఈ.డి. స్క్రీన్ల ద్వారా ప్రదర్శించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. షాపుల వివరాలు, దరఖాస్తుదారుల పేర్లు, లాటరీలో ఎంపిక అయిన వారి పేర్లను మైకుల ద్వారా అధికారులు అప్పటికప్పుడే ప్రకటించి ఈ మొత్తం ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేశారు. ఒక్కో షాపు కోసం మూడు లాటరీలను తీశారు. మొదటి లాటరీలో విజేతను ఎంపిక చేశారు. అదేవిధంగా మరో ఇద్దరు రిజర్వ్ అభ్యర్థులను కూడా ఎంపిక చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్.పి ఏ.ఆర్ దామోదర్ అధ్వర్యంలో పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. లాటరీలో ఎంపికైన 171 మందిలో 15 మంది మహిళలు ఉన్నట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఖాజా మోహీయుద్దీన్ చెప్పారు. ఎంపికైన వారు లైసెన్స్ రుసుములో ఆరో వంతు చెల్లించిన అనంతరం వారికి మంగళవారం ప్రావిజనల్ లైసెన్సు అందజేస్తామని అన్నారు. వీరు బుధవారం నుంచి షాపులను ప్రారంభించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కె. హేమంత్ నాగరాజు, అసి స్టెంట్ కమిషనర్ కె.విజయ, డి.ఆర్.ఓ. ఆర్. శ్రీలత, ఆర్.డి.ఓ. కె.లక్ష్మీప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, సత్య నారాయణ, కుమార్, జడ్పీ సి.ఈ.ఓ. చిరంజీవి, ఏ.ఎస్.పి. నాగేశ్వరరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పారిపోతున్న దొంగను పట్టుకున్న హోంగార్డు సీతారాం

### అభినందించిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్




ఒంగోలు, మేజర్‌న్యూస్: పారిపోతున్న ముద్దాయిని ధైర్య సాహసాలతో చాకచక్యంగా పట్టుకున్న హెూమ్ గార్డ్‌ను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు. ఈనెల 13వ తేదీన సాయంత్రం కనిగిరి టౌన్‌లోని దొరువు బజార్‌లో కొండకు సమీపంలో ఉన్న అయ్యప్ప ఆలయంలో సీసీ కెమెరాను ధ్వంసం చేసి, మూడు కలశం కుండలు వాటి విలువ సుమారు రూ: 15000 గల వాటిని దొంగతనం చేసి పారిపోతున్నట్లు వచ్చిన సమాచారం వచ్చింది. ఈ మేరకు కనిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో పామూరు బస్టాండ్ వద్ద విధులు నిర్వహిస్తున్న హెూమ్ గార్డ్ సీతారాం ప్రసాద్ ఘటనపై కనిగిరి ఎస్ఐకి ఫోన్‌లో విషయాన్ని తెలియజేశారు. కనిగిరి ఎస్ఐ ఆదేశాల మేరకు హెూమ్ గార్డ్ సంఘటన ప్రదేశానికి చేరుకొని దొంగ కొండ ఎక్కి పారిపోయేందుకు ప్రయత్నిస్తున్నట్లు గుర్తించాడు. హెూమ్ గార్డ్ కొండ ఏక్కి అతనికి ఎటువంటి హాని కలగకుండా చొక్కా ఇప్పుకుని చాకచక్యంగా అతన్ని పట్టుకొని, కొండ మీద నుండి క్రిందకు తీసుకోని వచ్చి, కనిగిరి పోలీస్ స్టేషన్‌లో అతని దొంగ సొత్తును అప్పగించారు. ఈ ఘటనపై ముద్దాయి కనిగిరి టౌన్‌కు చెందిన పోల అంకయ్య, (28) కనిగిరి పియస్ లో కేసు నమోదు చేశారు. విధి నిర్వహణలో పారిపోతున్న ముద్దాయిని చాకచక్యంగా పట్టుకొని, దొంగ సొత్తును స్వాధీనం పరుచుకున్న హెూమ్ గార్డ్ 764 సీతారాం ప్రసాద్‌ను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి క్యాష్ రివార్డ్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, ఆర్ఐ సీతారామిరెడ్డిలు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ప్రజా సమస్యలను గాలికొదిలేసిన వైసిపి ప్రభుత్వం

### ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట


### ఏల్చూరులో అభివృద్ధి పనుల శంకుస్థాపనలో మంత్రి గొట్టిపాటి

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా మీ ప్రభుత్వం పాలనను సాగిస్తుందని రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని ఏల్చూరులో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. గడచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనుకకు పోయిందని, అన్ని ప్రాంతాల అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. ఏల్చూరు గ్రామంలో 40 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అద్దంకి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు 19 కోట్ల నిధులు వెచ్చించనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో, రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణం పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థను నిర్మించేందుకు చంద్రబాబు ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పించేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించార. గ్రామాలలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అన్ని గ్రామాలలోనూ వాటర్ ప్లాంట్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్మాణానికి స్థలాలను అధికారులు సిద్ధం చేయాలని తధానుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రోజుకు 18 గంటలు కష్టపడుతున్నారని, కూటమి ప్రభుత్వ పాలనతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందన్నారు.



ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి కేలప్రోలు రమేష్ బాబు, మండల టిడిపి అధ్యక్షులు గాడిపర్తి వెంకటరావు, మండల మహిళా టిడిపి అధ్యక్షురాలు కొనికి గోవిందమ్మ, చినగాలయ్య, అట్లా పెద్ద వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అల్పపీడనంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సూచించారు. రాష్ట్ర వాతావరణ శాఖ అధికారులు అందించిన వివరాల మేరకు రానున్న రెండు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. లోతట్టు ప్రాంతలలో నివసించే ప్రజలు అధికారుల సూచనల మేరకు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. వర్షాలకు తడిసి ఉన్న పాతపడిన భవనాలు, రేకుల షెడ్లు, మట్టి గోడల ఇళ్లల్లోను, ఒరిగిపోయి బీటలు వారిన ప్రహరీ గోడల వెంట ప్రజలు ఉండరాదని తెలిపారు.మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. భారీవర్షాలతో పొంగి పొర్లే వాగులు, కాలువలు, రోడ్లు ,కల్వర్టులు, మ్యాన్ హెూల్స్ కు దూరంగా ఉండాలని తెలిపారు.భారీవర్షం పడేప్పుడు పిడుగులు పడే అవకాశం ఉన్నందున బయటకు వెళ్ళవద్దని సూచించారు. ఒరిగిన విద్యుత్ స్థంబాలు, తీగలు, చెట్లు, హెూర్డింగ్స్ క్రింద ఉండకుండ తగు జాగ్రత్తలు పాటించాలి తెలిపారు. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నదన్న వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికల నేపథ్యంలో పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశువుల-గొర్రెల కాపరులు చెట్ల క్రింద, పోల్స్, టవర్స్ క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: గ్రామసీమల అభివృద్ధికి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్న దని మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. పల్లెపండు గ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని వెల్లబాడు,కుచ్చెళ్ళపాడు గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే ఆనంద బాబు శంకుస్థాపన చేశారు.వెల్లబాడులో రూ 10 లక్షల తో సిసి రోడ్డు నిర్మాణం,కుచ్చళ్లపాడు లో రూ 30 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటపడిందన్నారు.గత ప్రభుత్వం ఒక్క రోడ్డు వేసిన పాపాన కూడా పోలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వం లో కూటమి ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణానికి అంకిత భావంతో పనిచేస్తుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాజుల వెంకటసుబ్బయ్య,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు,పూసా రాజేష్, మాజీ ఎంపీపీ దండే వెంకటసుబ్బారావు, సోమరౌతు అనురాధ,బ్రహ్మేశ్వర రావు,మాజీ సర్పంచ్ తాడికొండ సుధీర్,విష్ణుమొలకల ఆంజనేయులు, తహసిల్దారు ప్రమీల, ఎంపీడీవో శివన్నారాయణ,గ్రామ కార్యదర్శి సాదిక్,వెల్లబాడు మాజీ సర్పంచ్ తెల్లబాటి ఏసేబు,కె వెంకటేశ్వరరావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కృష్ణంశెట్టి పల్లె, కంచిపల్లె పంచాయతీలలో రూ.75 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముత్తుముల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ ప్రగతికి అండగా కార్యక్రమాన్ని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మండలంలోని కృష్ణంశెట్టిపల్లె గ్రామ పంచాయతీలో ప్రారంభించారు. మొదటగా కె.ఎస్.పల్లె గ్రామ పంచాయతీలోని ఉప్పలపాడు గ్రామంలో రూ.10 లక్షలు, అక్కలరెడ్డి పల్లె గ్రామంలో రూ.10లక్షలు, కృష్ణంశెట్టిపల్లె గ్రామంలో రూ.30 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గ్రామాలలో అభివృద్ధి చేసే దిశగా నేడు తొలి అడుగు పడిందని, గ్రామాల్లో ప్రజలకు కావలసిన అన్నీ మౌలిక వసతులను కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో స్థానిక సర్పంచ్ దాసరి ఎలిజబెత్ తెలుగుదేశం పార్టీలో చేరగా, వారికి టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కంచి పల్లె గ్రామ పంచాయతీలో రూ.25 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, స్థానిక సర్పంచ్ దాసరి ఎలిజబెత్, జడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, దప్పిలి శ్రీనివాసరెడ్డి, మండల తహసిల్దార్ ఆంజనేయ రెడ్డి, పంచాయతీరాజ్ డీఈ సుబ్బారెడ్డి, హౌసింగ్ డీఈ ఖదీర్ బాషా, తెలుగుదేశం పార్టీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకి రూ.30, 85,000ల

# భారీ విరాళాన్ని అందించిన ఎరిక్షన్ బాబు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం యర్రగొండపాలెం నియోజకవర్గం తరపున 30,85,000 రూపాయల చెక్కును అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా భారీ విరాళం అందించి వరద బాధితుల పక్షాన అండగా ఉన్నందుకు చంద్రబాబు టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబుకి విరాళాలు అందించిన వారికి అభినందించారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ నాయకులు, మండల టిడిపి కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి, టీ.ఎన్.టియు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చంటి, గొట్టం శ్రీనివాస్ రెడ్డి, తంగిరాల మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## లాటరీ ద్వారా మద్యం దుకాణాలు

# పారదర్శకతతో కేటాయింపు: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: మద్యం నూతన విధానం ద్వారా మద్యం దుకాణాల కేటాయింపులు పారదర్శకతతో చేపట్టామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మద్యం దుకాణాల టెండర్ ప్రక్రియ సోమవారం స్థానిక ఎం ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో జరిగింది. మద్యం దుకాణాలకు అత్యధికంగా టెండర్లు రావడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు రెండు కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఒక కౌంటర్ వద్ద జిల్లా కలెక్టర్ వెంకట మురళి హాజరు కాగా అధికారులు టెండర్ బాక్స్ లను తెరిచారు. మరొక కౌంటర్ వద్ద జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ హాజరు కాగా ఎక్సైజ్ అధికారులు టెండర్ బాక్స్ లను తెరిచారు. బాపట్ల జిల్లాలో 117 దుకాణాలకు 2,149 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రకటించారు. అనంతరం ఒక్కొక్క దుకాణానికి అత్యంత పారదర్శకంగా లాటరీ నిర్వహించారు. లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అందరికీ ఆమోదయోగ్యంగా, ప్రజల శ్రేయస్సును కోరుతూ మద్యం దుకాణాల కేటాయింపులలో అందరికీ సమాన అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన మద్యం అందించడానికే నూతన విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఏ వ్యక్తి అయినా, ఎన్ని దరఖాస్తులు అయినా ఎక్కడి నుంచి అయినా టెండర్ వేసే అవకాశం కల్పించామన్నారు. ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అందరికీ ఆమోదయోగ్యంగా ప్రజా శ్రేయస్సు కొరకు మద్యం నూతన విధానాన్ని అమలు చేసిందన్నారు. అధికారులు, మద్యం వ్యాపారులు, మద్యం వ్యాపారంపై ఆసక్తి ఉన్నవారు ఉత్సాహంగా పాల్గొనడం సంతోషదాయకమన్నారు. దరఖాస్తుదారులంతా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడంలో సహకరించారన్నారు. అధికారులు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. చట్టబద్ధంగా నిర్వహించే కార్యక్రమంలో అధికారులు, వ్యాపారుల సహకారం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మద్యం నూతన విధానాన్ని పక్కాగా అమలయ్యేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, గంటా దేవదత్తు, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ బి వెంకటేశ్వర్లు, ఆర్ డి ఓ పి గ్లోరియా, ఎక్సైజ్ శాఖ సి ఐ, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సత్యకుమార్‌ను కలసిన కూటమి నేతలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సచివాలయం నందు ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ని ఎర్రగొండపాలెం నియోజకవర్గ కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగడ్డ శ్రీనివాసులు, ఎన్డీఏ కూటమి ఇన్చార్జులు, టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, బిజెపి ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరరావు, ఎర్రగొండపాలెం మండల అధ్యక్షులు మాదాల సూర్య నారాయణ, ఎర్రగొండపాలెం టిడిపి మండల అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, దోర్నాల బిజెపి మండలం అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి, పెదార వీడు మండల అధ్యక్షులు బి.కోటిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు ఏరువా మల్లికార్జున్ రెడ్డి, పెద్దారవీడు టిడిపి మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, గిరిజన మోర్చా స్టేట్ జోనల్ ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు నాయక్, దేవసోత్, టిడిపి నాయకులు శనగ నారాయణరెడ్డి, రెంటపల్లి సుబ్బారెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, షేక్ మాబు, సత్యనా రాయణ గౌడ్, మంత్ర నాయక్, కామేపల్లి వెంకటేశ్వర్లు, కాకర్ల కోటయ్య, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గ్యార్మి పండగ వేడుకల్లో ఎమ్మెల్యే ముత్తుముల



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాజుపాలెం గ్రామంలో సోమవారం నిర్వహించిన గ్యార్మీ పండుగ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి పండుగలు కుల మతాల సమైక్యతకు, అన్ని రకాల ప్రజలు కలసి పండుగను చేసుకొని సంతోషంగా జీవించే దానికి అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు. అనంతరం స్థానిక నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఓబుల్ రెడ్డి, ముత్తుముల సంజీవరెడ్డి, మండల టిడిపి నాయకులు బోనేని వెంకటేశ్వర్లు, మహబూబ్‌ఖాన్, తోట వెంకటేశ్వర్లు, లకుమారపు శ్రీనివాసులు, కాజాపీరా, గౌస్, ఖాసింమియా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రిషిక్ రెడ్డి జన్మదిన వేడుకలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కారుమంచి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కొండెపి నియోజకవర్గ వైకాపా సీనియర్ నాయకులు ఆనం సత్యనారాయణ రెడ్డి మనవడు రిషిక్ రెడ్డి మొదటి జన్మదిన వేడుకలు ఆదివారం సాయంత్రం ఢిల్లీ హైవే రెస్టారెంట్ నందు ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్పన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైకాపా జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, వేమూరు వైకాపా ఇంచార్జ్ వరికూటి అశోక్ బాబు, నెల్లూరు రూరల్ వైకాపి ఇన్చార్జ్ ఆనం విజయ కుమార్ రెడ్డి, నెల్లూరు వైకాపా నాయకులు ఆనం జయ కుమార్ రెడ్డి సమక్షంలో బర్త్ కేక్ కట్ చేసి రిషిక్ రెడ్డికి తినిపించారు. అనంతరం నాయకులు రిషిక్ రెడ్డికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. జిల్లాలోని నలుమూలల నుండి, నెల్లూరు జిల్లా నుండి వైకాపా నాయకులు, కార్యకర్తలు, బంధువులు భారీ సంఖ్యలో పాల్గొని రిషిక్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆనం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తన మనవడు రిషిక్ రెడ్డి జన్మదిన వేడుకలకు వచ్చి రిషిక్ రెడ్డిని నిండు మనసుతో ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.






# ఘనంగా పంచాయతీ వారోత్సవాలు ప్రారంభించిన గొట్టిపాటి లక్ష్మి


కురిచేడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఆదేశించిన విధంగా కురిచేడు మండలంలో సోమవారం పల్లె పండగ - పంచాయతీ వారోత్సవాలు 14 నుండి 20వ తేదీ వరకు ఘనంగా భూమి పూజలు నిర్వహించబడ్డాయి. కురిచేడు మండలంలో జరిగిన ఈ భూమి పూజకు దర్శి నియోజకవర్గం కూటమి టిడిపి అభ్యర్థిని గొట్టిపాటి లక్ష్మి రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. కురిచేడు పంచాయితీలో 70 లక్షలు సీసీ రోడ్లు డ్రైనేజికి భూమి పూజ ఆమె పాల్గొనడం జరిగింది. అలాగే ఆవులమంద పంచాయితీలో 40లక్షలు సీసీ రోడ్లు నిర్మాణం కోసం భూమి పూజలో ఆమె పాల్గొన్నారు. పడమర వీరాయపాలెం పంచాయతీలో 20 లక్షలు సీసీ రోడ్లు నిర్మాణం కోసం జరిగిన భూమి పూజలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 3000 కిలోమీటర్ల గాను 3 వేల కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని ఉపాధి నిధులు గత ప్రభుత్వం వైఎస్ఆర్సిపి నిర్లక్ష్యం చేసి పరిపాలన అస్తవ్యస్తంగా తయారు చేసిందని మన ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే 3000 కిలోమీటర్లు సిసి రోడ్లు అయితేనేమి ఆర్ఎంపీ రోడ్లు అయితేనేమి డ్రైనేజీలు అయితేనేమి నిర్మాణం కోసం మూడువేల కోట్లు మంజూరు చేయటం ఆనందించదగిన విషయం. కురిచేడు మండలానికి 34 పనులు గ్రామ సభల ద్వారా పంచాయతీల్లో గుర్తించడం జరిగిందని, వాటికోసం మూడు కోట్లు కురిచేడు మండలానికి మంజూరు చేయటం జరిగింది. ఈ పనులన్నీ పంచాయతీరాజ్, గ్రామఅభివృద్ధిశాఖ అధికారులను నియమించిందని మెటీరియల్ను సద్వినియోగం చేసుకొని ప్రజలకు అవసరమైన చోట సీసీ రోడ్లు నిర్మాణం డ్రైనేజీ నిర్మాణం జరగాలని పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు నేటి నుండి 20వ తారీకు వరకు జరగాలని ప్రజలందరికీ మంచి జరగాలని కూటమి ప్రభుత్వం అభివృద్ధి ఇలా ఉంటుందని వారికి అర్థమయ్యేలా ఈ వారోత్సవాలలో భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చింది.

**ఆవులమంద పంచాయతీలో.....**

ఆవులమంద పంచాయతీ ఆడపడుచులు గొట్టిపాటి లక్ష్మి రాకను అపురూపంగా ఆహ్వానించి ఆనందించారు. ఆవులు ముందు గ్రామంలోని ఆడపడుచులు వారి పంచాయతికి 40 లక్షలు కేటాయించడం అభివృద్ధి పథంలో కూటమి దూసుకెల్లడం గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణం వల్ల రవాణాకు అణువుగా గ్రామం లోని వీధులు అందంగా తీర్చిదిద్దబడతాయని ఆనందంతో ఆమెకి ఆహ్వానం పలికారు.

సోమవారం జరిగిన భూ పూజ కార్యక్రమంలో గొట్టిపాటి లక్ష్మితో పాటుగా భర్త కడియాల లలిత సాగర్, నారశెట్టి పాపారావు, గ్రామ పంచాయితీ అధికారులు షేక్ చాంద్ బి, మధుబాబు, జగన్మోహన్ రెడ్డి పంచాయతీ సిబ్బంది, కురిచేడు మండల టిడిపి జనసేన నాయకులు అధ్యక్షులు నెమలెయ్య, మొగల్ మస్తాన్వలి, గంధం గురునాథం, కోటి లగయ్య, గొట్టిపాటి వెంకటేశ్వర్లు, గొట్టిపాటి రామయ్య, కురిచేడు మండల ఆర్యవైశ్యులు గ్రంధి శీల నాగరాజు, అయ్యప్ప, పోలేపల్లి నారాయణ, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# పల్లె పండుగలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం శంకుస్థాపన చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలోని పెద్ద పట్టపు పాలెం గ్రామంలో 34.86 లక్షల నిధులతో నూతన సిసి రోడ్లు, చాకిచర్ల గ్రామంలో 30.53లక్షల రూపాయలతో సిసి రోడ్లు, చాగొల్లు గ్రామంలో 27లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీ రాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంచాయతీ రాజ్ శాఖామంత్రి పవన్‌కళ్యాణ్ రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో మౌలిక వసతులు కల్పన కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి ముఖ్యమంత్రి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. కందుకూరు నియోజక వర్గంలో అన్ని పంచా యతీలకు మౌలిక వసతులు కల్పించుటకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీఇచ్చారు. ఎంపీ డీఓ ఎన్.విజయ, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, పంచాయతీ రాజ్ డిఈ వెంకటేశ్వరరావు, చాకిచర్ల, పెద్ద పట్టపుపాలెం, చాగొల్లు గ్రామ పార్టీ అధ్యక్షులు మిరియం మల్లికార్జున, ఆవుల రఘు, శ్రీనివాసులు నాయకులు అశోక్,సున్నపు రామకృష్ణ, ఆవుల జయరాం, రామ్మూర్తి,వాసు, సుదర్శి సాంబయ్య సుదర్శి శీను, చేతల భాస్కరరావు, కొప్పోలు రవి, కారసాల అంకమ నాయుడు, వల్లూరి వెంకట రమ ణయ్య, వర్ధినేని శ్రీనివాసులు, వర్ధినేని వెంకటరావు, రాయపాటి మహేశ్వ రరావు, కారసాల శీను, కడియాల సుబ్బారావు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాగులు తలపిస్తున్న రోడ్లు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న జోరు వానలకు ముఖ్య రహదారులు, ఎస్సీ కాలనీలు, స్కూలు మైదానాలు నీటితో మునిగి వాగుల రూపంలో దర్శనమిస్తున్నాయి. మద్దిపాడు ఎస్సీ కాలనీలో వర్షానికి విపరీతమైన వాటర్ ప్రవహించి నివాస గృహాల వారికి చాలా ఇబ్బంది కలిగించుచున్నది. గుళ్లాపల్లి హైస్కూలు ప్రాంగణంలో వర్షపు నీటితో చెరువులా దర్శనమిచ్చింది. మద్దిపాడు మండల హెడ్ క్వార్టర్ నందు హైవే సర్వీస్ రోడ్డు నందు ప్రక్కనే ఉన్న ప్రభుత్వ కార్యాలయాలైన పోలీస్‌స్టేషన్, తహసీల్దారు వారి కార్యాలయము, ఎంపీడీవో ఆఫీస్ ప్రాంతాలలో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు, ప్రజలు డివైడర్ ఎత్తున నీరు ప్రవహించినందున చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఇంజనీర్ అసిస్టెంట్ షేక్ షరీఫ్

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మార్వో జనార్ధన్ తెలియపరచినట్టు వావిలేటిపాడు ఇంజనీర్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పేర్కొన్నారు. సోమవారం తుఫాన్ ప్రభావంగా కురుస్తున్న భారీవర్షం కారణంగా జిల్లాకలెక్టర్ ఆదేశం మేరకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉద్దేశంతో ఎక్కడికక్కడే అధికారులను సిద్ధం చేసినట్టు ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్ తెలిపారు. వావిలేటిపాడు, జరుగుమల్లి, చింతలపాలెం, నందనవనం, కే.బిట్రగుంట గ్రామాల్లో ప్రజల్లో అప్రమత్తంగా ఉండేందుకు ఈ పాటికి ఆయా గ్రామాల్లో వీఆర్వో, వీఆర్ఏ, పంచాయతీ కార్యదర్శులను టీములుగా విభజించినట్టు ఎంఆర్ఓ జనార్ధన్ తెలిపారు. వావిలేటిపాడు గ్రామంలో ఈ గ్రామం లోతట్టు గ్రామం గుర్తించి అధికారులను సిద్ధం చేసినట్టు ఎంఆర్ఓ తెలిపారు. ఈ భారీ వర్షాలకు కారణంగా చెట్లు పడిపోవడంతో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వాటి పక్కనే కొన్ని ఇళ్లకు ఉండటం గమనించి వాళ్ళని ఇబ్బంది కలిగించకుండా జాగ్రత్తలు చేసినట్టు ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ తెలిపారు.




## భారీవర్షాలతో ప్రకాశం భవన్‌లో కంట్రోల్, మీడియా వాచింగ్ రూములు పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కారణంగా ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకోవడం కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూముతో పాటు మీడియా వాచింగ్ రూమును ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణతో కలసి మీడియా వాచింగ్ రూమును పరిశీలించారు. తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో జిల్లాకు సంబంధించి మీడియాలో వస్తున్న తుఫాన్ సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు సంబంధిత న్యూస్‌నుపై అధికారులకు తెలియచేయాలని జిల్లా కలెక్టర్, సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, ఎస్డిసి సునీల్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఒంగోలు పోలీసు శిక్షణా కళాశాల ప్రిన్సిపల్‌గా రాధిక బాధ్యతలు

### - జిల్లా ఎస్పీను కలిసి మొక్క అందజేత




ఒంగోలు, మేజర్‌న్యూస్ : సాధారణ బదిలీలలో భాగంగా ఒంగోలు పోలీసు శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్‌గా జి.ఆర్.రాధిక బదిలీ అయ్యారు. సోమవారం ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో శ్రీకాకుళం జిల్లా ఎస్పీగా పనిచేసి ప్రజల మన్ననలను పొందారు.

## నేడు నందనవనంలో సిసి రోడ్ల శంకుస్థాపన

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం ఎలికావారిపల్లి గ్రామంలో మంగళవారం జరిగే సిసి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమాలకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహిస్తారని కనుక మండల పరిధిలోని రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, మండల స్థాయి, గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, కస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జీలు, అనుబంధ సంఘాల నాయకులు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మురహరి నర్సయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మున్సిపల్ చైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలను అప్రమత్తం చేసేందుకు సోమవారం శివారు కాలనీలలో మున్సిపల్ చైర్మన్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీల ప్రజలతో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటికి రావద్దని సూచించారు. వర్షాలు తగ్గే వరకు అప్రమత్తత అవసరమన్నారు.

## ఎంపీడీవోగా మస్తాన్‌వలి అదనపు బాధ్యతలు



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల ఎంపీడీవోగా సయ్యద్ మస్తాన్వలిని పూర్తిఅదనపు బాధ్యతలు చేపట్టాల్సిందిగా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో స్థానిక ఏవోగా ఉన్న ఆయన సోమవారం ఎంపీడీవోగా పూర్తి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా ప్రతినిధులను సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని, అలాగే ప్రభుత్వం ద్వారా అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. నూతనంగా ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన సయ్యద్ మస్తాన్ వలికి స్థానిక ఇఒఆర్డి డి.బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు రేపల్లెలో టీడీపీ విస్తృస్థాయి సమావేశం: మల్లాది



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలుకు ఈరోజు 15వ తేదీ మంగళవారం సాయంత్రం మూడు గంటలకు రేపల్లె ఎంసీఏ కళ్యాణ మండపం లో తెలుగుదేశం పార్టీ విస్తృస్థాయి సమావేశం రాష్ట్ర రెవె న్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ అధ్య క్షతన జరుగుతుంది అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ తెలిపారు. కావున మం డలంలోని రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, వార్డు, స్థాయి నాయకులు, యూనిట్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొని వలసిందిగా ఆయన కోరారు.

## శ్రీ భగవాన్ శ్రీ కృష్ణ యాదవ అన్నదాన సత్రంలో భోజనాలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల ఎంపిపి గుమ్మా పద్మజ యల్లేష్ యాదవ్ తనయుడు గుమ్మా ధీరజ్ శ్రీకృ ష్ణ యాదవ్ జయంతి సందర్భంగా అతని ఆత్మకు శాంతి చేకూరాలని శ్రీశైలంలోని సాధువులు, వృద్ధులు, వికలాంగులకు అల్పాహారం, భగవాన్ శ్రీ కృష్ణ యాదవ అన్న దాన సత్రం నందు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.

# రూ.50లక్షలతో నిర్మించనున్న రోడ్లకు శంకుస్థాపన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా దోర్నాలలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న 5 నూతన రోడ్లు పనులకు శంకుస్థాపన చేశారు. దోర్నాలలోని పెద్ద మసీదు వీధి, సప్తగిరి హోటల్ పక్కన, లహరి హోటల్ పక్కన, గిరిజన స్టోర్ బజారు, కొత్త మసీదు వద్ద నూతన రోడ్లకు శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గ్రామ స్థాయిలో తీసుకున్న తీర్మానాలతో ఈ పనులను ప్రారంభించినట్లు ఎరిక్షన్ బాబు తెలిపారు. ప్రజలకు మంచి చేయాలని దృఢ సంకల్పంతో కలిగిన నాయకత్వంలో రాష్ట్ర ప్రగతి పరుగులు పెడుతుంది మంత్రి గొట్టపాటి రవికుమార్. గత నెలలో దోర్నాల పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కి అక్కడ ప్రజలు మంత్రి దృష్టికి రోడ్ల సమస్యలు తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి రెండు నెలలలో రోడ్లు వేయిస్తామని హామీ ప్రజలకు ఇచ్చారు. అందులో భాగంగా సోమవారం ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు ప్రజలతోనే కొబ్బరికాయ కొట్టించి 50 లక్షల రూపాయలతో నిర్మించిన ఆయా నూతన రోడ్లకు శంకుస్థాపన చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పంచాయతీరాజ్ డిఈ సుబ్బారెడ్డి, ఎం.డి.ఓ ఎం.నాసర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ మోహన్ రావు, మలేరియా, సూపర్వైజర్ కందుల ఇజ్రాయిల్, సచివాలయాల సిబ్బంది, కూటమి నాయకులు, టిడిపి మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, వల్లపునేని లాయర్ కాశయ్య, బిజెపి నాయకులు తంగిరాల సీతారెడ్డి, ఎస్కే మాబు, ఎస్కే మంజూర్, జనసేన నాయకులు గుర్రాల ప్రసాద్, ఎస్కే రఫీ, ఎస్కే బాషా, పటాన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి జంగిలి పిచ్చయ్య, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పల్లెపండుగ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని గంటవాని పల్లె, చిన్న దోర్నాల సిసి రోడ్లకు స్పెషల్‌ఆఫీసర్ జగన్నాథ రావు శంకుస్థాపన చేశారు. ఎం.డి.ఓ ఎం.నాసర్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం చుట్టింది అన్నారు. ఐదేళ్ల పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగించింది. రాష్ట్రంలో గత టీడీ హయాంలో వేసిన రోడ్లు తప్ప ఐదేళ్లలో ఎక్కడా ఒక్క రోడ్డు నిర్మాణం కూడా జరగలేదు అన్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పట్టణంలో పల్లెలలోఅభివృద్ధి పనులకు శంకుస్థాపన చేపట్టిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం. ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు. అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు అని ఆయన అన్నారు. అభివృద్ధి మా ధ్యేయం గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్‌లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. సోమవారం పలు గ్రామాలలో పల్లె పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక పార్టీ నేతలు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నల్లగుంట్లలో ఉచిత వైద్యశిబిరం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొర్రప్రోలు పరిధిలోని దోర్నాల మండలంలోని నల్లగుంట్లలో వైద్యాధికారి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వానలు విపరీతంగా కురుస్తున్నందున అందరూ కాచి చల్లార్చిన నీరు తాగాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని చెప్పారు. సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, బోధకాలు, మెదడు వాపువ్యాధులు రాకుండా, ఇంటి పరిసరాలలో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని, మురుగునీరు లేకుండా చూసుకోవాలని కూడా చెప్పారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ గౌస్ మొహిద్దీన్, సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ ఇశ్రాయేలు, సూపర్వైజర్ రాఘవేంద్ర రావు, ఏ.ఎన్.ఎం.లక్ష్మి దేవి, ఆశాలు నాగమ్మ, మల్లీశ్వరి, వెంకటమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలు దక్కించుకున్న యజమానులు



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ మద్యం షాపుల టెండర్ల డ్రా బాపట్ల జిల్లా కలెక్టర్ సమక్షంలో మద్యం షాపులు టెండర్ల డ్రా తీయడం జరిగిందని రేపల్లె పరిధిలోని12 షాపులకు మద్యం దుకాణాలు విక్రయించందుకు డ్రా లో అర్హత సాధించారని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ దివాకర్ తెలిపారు. సోమవారం షాపులు డ్రా అనంతరం దక్కించుకున్న యజమానుల పేర్లు ప్రకటించారు. రావెల వేణుగోపాలకృష్ణ, దామెర్ల రవిచంద్ర, అలపర్తి జ్యోతి ప్రకాష్, అలపర్తి రోహిత్ కుమార్, మోర్ల అంజయ్య, మోర్ల అంజయ్య, రెండు షాపులు, పి పి ఎన్ శ్రావణ్ కుమార్, సిహెచ్ రాంబాబు, బోరుగడ్డ వెంకట్రావు, బేతపూడి నాగ మనోహర్, అనగాని ఏడు కొండలు, కనపర్తి జీవన్, రేపల్లెలో మద్యం దుకాణాలు దక్కించుకున్న యజమానులుగా ప్రభుత్వం నుండి గుర్తింపు పొందినట్లు ఎక్సైజ్ సిఐ దివాకర్ తెలిపారు. రేపల్లె పట్టణ మండల పరిధిలో మొత్తం 12 షాపులకు గాను 137 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈనెల 16వ తేదీ నుండి నూతన మద్యం పాలసీ విధానం ప్రకారం మద్యం దుకాణాలు పనిచేస్తాయని సీఐ తెలిపారు.

# నారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.3,25,056లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం రూ.3,25,056లు వచ్చినట్లు దేవస్థానం ఇఓ గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ సందర్భంగా పూజాటికెట్లు ద్వారా రూ.78,610లు, లడ్డుప్రసాదాలు అమ్మకం ద్వారా రూ.34,440లు, శాశ్వత అన్నదాన పథకానికి రూ.70,434లు, దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి రూ.1,36,056లు, ఇతర విరాళాలు రూ.5,516లు వచ్చినట్లు ఇఓ తెలిపారు. దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి హైదరాబాద్ వాస్తవ్యులు బద్రీ సాంబశివరావు, అరుణ కుమారుడు బద్రీ నారాయణ వెంకటసాయి రూ.1,00,001లు, నెల్లూరు జిల్లా వలేటివారిపాలెం మండలం కలవళ్ళ వాస్తవ్యులు మాదేపల్లి హరినారాయణ, శైలజ దంపతులు రూ.25వేలు దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కె.చినఆదినారాయణ సమక్షంలో ఇచ్చినట్లు ఇఓ జి.నరసింహబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, దాతలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కదిరి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన ప్రముఖులు గోను చంద్రశేఖరరెడ్డి బ్రదర్స్ గోనునారాయణరెడ్డి, సరస్వతి దంపతుల కుమారుడు అఖిల్ రెడ్డి భవ్యరెడ్డిల వివాహ వేడుకల్లో ఆదివారం రాత్రి కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, పలువురు నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరిపార్థసారథి వెంట పలువురు నాయకులు, స్థానికులు ఉన్నారు.

## కెఎస్ఆర్ హ్యాండ్లూమ్స్‌లో దసరా ఉత్సవాలు



చీరాల, మేజర్‌న్యూస్: విజయదశమి పర్వదినం రోజు కేఎస్ఆర్ హ్యాం డ్లూమ్స్ లో కేసర్ అధినేత కే.శ్రీనివాస రావు దంపతులచే రాజరాజేశ్వరి అమ్మ వారి అలంకారంతో అలాగే నిత్యము దసరా శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా జరిగాయి. పూజా కార్యక్రమం అనంతరం కంపెనీలో పని చేసే అందరికీ కూడా అమ్మవారి అన్న ప్రసాద వినియోగ కార్యక్రమం జరిగింది.

## లక్ష్మి సుకన్యను అరెస్టు చేయాలి: గంటా సుబ్బారావు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల వినాయకపురం గ్రామంలో లక్ష్మీ సుకన్య అను ఇతర కులానికి చెందిన మహిళతో వివాహేతర సంబం ధం పెట్టుకొని బలవన్మరణానికి పాల్పడిన గంట శేఖర్ అను ఎస్టి కులస్తుడి కేసులో లక్ష్మీ సుకన్యను అరెస్టు చేయాలని సోమవారం బాపట్ల ఎస్పీని గ్రీవెన్స్ సెల్‌లో బహుజన గిరిజన రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆదేశాలమేరకు చీరాల డిఎస్పీ ని ఈకేసు విచారణాధికారిగా నియమించారని బహుజన గిరిజన రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుబ్బారావు డీఎస్పీ కార్యాలయం వద్ద సోమవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ ఘటన క్రైమ్ నెంబర్ 234/24 సెక్షన్ 194 క్రింద వేటపాలెం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయటం జరిగింది.

## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చీరాల, మేజర్‌న్యూస్: అల్పపీడన ద్రోణి కారణంగా బాపట్ల జిల్లా వ్యాప్తంగా తెల్లవారుజాము నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. తహశీల్దార్ గోపికృష్ణ మాట్లాడుతూ వాడరేవు, రామాపురం, పొట్టి సుబ్బయ్యపాలెం, కటారిపాలెం పలు లోతట్టు ప్రాంతాలు ప్రజలను అప్రమత్తం చేసి సురక్ష ప్రాంతాలకు తరలించామన్నారు.

# పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి: ఎంపీడీవో






పంగులూరు, మేజర్‌న్యూస్: పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగ నాంది కావాలని పంగులూరు ఎంపీడీవో కే.స్వరూపరాణి అన్నారు. పల్లె పండుగ కార్యక్రమం సోమవారం మండలం లోని చందలూరు గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో స్వరూప రాణి మాట్లాడుతూ, చందలూరు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వివిధ రకాల పనులు చేపట్టి, ఒక కోటి 52 లక్షల రూపాయలు పనులు చేసి, 693 కుటుంబాలకు ఉపాధి కల్పించినట్లు తెలిపారు. ఇందులో 30 లక్షల రూపాయల వ్యయంతో 597 మీటర్ల పొడవు గల సిమెంటు రోడ్లు, నాలుగు లక్షల అరవై వేల రూపాయలతో రెండు గోకుల శాలలు మంజూరయ్యాయి అన్నారు. పండ్లతోటల పెంపకానికి ఐదు లక్షల 49వేల రూపాయలు, 16,500 మీటర్ల పొడవు గల పంట కాలువల పునరుద్ధరణకు 35 లక్షల 70వేల రూపాయలు, ఒక ఫారం పాండుకు 41వేల రూపాయలు మంజూరైనట్లు స్వరూప రాణి చెప్పారు. 35 ఇతర పనులకు 75 లక్షల 80 వేల రూపాయలు మంజూరయ్యే అన్నారు. నిజంగా ఈ పనులుతో గ్రామపంచాయతీలో పండుగ వాతావరణం నెలకొంటుందని చెప్పారు. నోడల్ ఆఫీసర్, మండల విద్యాశాఖ అధికారి జి. వీరాంజనేయులు మాట్లాడుతూ, ప్రభుత్వ చేపట్టిన ఈ అభివృద్ధి పథకాలను ప్రజల ఉపయోగించుకోవాలని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని కోరారు. అనంతరం గ్రామ సర్పంచి పెంట్యాల కృష్ణారావు సిమెంటు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ గడ్డం హనుమంతరావు, ఈఓఆర్‌డి సుమంత్, ఏపీవో సంతోషమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు మురకొండ సుబ్బారావు, మాజీ జెడ్పిటిసి కర్రి వెంకట సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



దర్శి, మేజర్‌న్యూస్: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని యంపిడిఓ కృష్ణమూర్తి అన్నారు. పల్లె పండుగ అనే కార్యక్రమంలో భాగంగా దర్శి మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీలో సీసీ రోడ్ సైడ్ రైన్ నిర్మాణం కొరకు భూమి పూజ చేయడం సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ ఆరేటి లక్ష్మీ, ఎల్.కృష్ణమూర్తి, ఈఒఆర్‌డి ఏ.సుధాకర్ రావు, సీనియర్ సహాయకులు ఎస్.సత్యనారాయణ, ఎంఈఓ రఘు రామయ్య, ఎంఈఓ 2 బి.రమాదేవి, సిడిపిఓ భారతి పాల్గొన్నారు.

## గంగాధర్ సేవలు మరువలేనివి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బోటుకు గంగాధర్ సేవలు మరువ లేనివని పలువురు అన్నారు. గంగాధర్ రిటైర్మెంట్‌ను దర్శి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘనంగా నిర్వహించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఆయన ఆయుష్షు ఆరోగ్యం తో శేష జీవతం గడపాలి అని అన్నారు. పదవి రిటైర్ అయిన కూడా, సేవ దృక్పథంతో ఉండాలని కోరారు. ఆయన టైం ఫంక్చువాలిటీ, నియమ నిబంధనలతో పని చేశారని అన్నారు. మచ్చలేని భాద్యతలు ఆయన నిర్వర్తించారని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, యి.పి.పి ఆదినారాయణ, పట్టాభి రామిరెడ్డి, రమణారెడ్డి, శివ శర్మ, శ్రీనివాస శాస్త్రి, బసవేశ్వర రావు, గడ్డి శ్రీను,రాజ శేఖర్ రెడ్డి, రవీంద్ర, సురేష్, సుబ్బారెడ్డి, స్టాఫ్ న్యాయవాదులు అందరూ పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలో పొన్నూరు అధ్యాత్మిక ప్రవచనం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో శ్రీశైలంలో వెలసిన శ్రీ భ్రమరాంబిక దేవి దశమిరోజు పరిపూర్ణమైన రూపంలో భక్తులకు దర్శనమిచ్చి అనుగ్రహిస్తుందని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శ్రీశైల దేవస్థానంలోని ధర్మనిధి వేదికపై ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక ప్రవచనం కార్యక్రమంలో పొన్నూరు వేంకట శ్రీనివాసులు దేవి శరన్నవరాత్రి వైభవం పై ప్రసంగించారు. నవదుర్గలుగా అమ్మవారిని తొమ్మిది రోజు ఆరాధించడం వలన మానవుల్లో ఉన్న అసురశక్తులు నశించి పోయి నరుడు నరోత్తముడుగా మారుతాడని అన్నారు. దేవీనవరాత్రుల్లో శక్తి ఆరాధన వాక్కుని, శక్తిని, ఐశ్వర్యాన్ని, యశస్విని ఇస్తుందని అన్నారు. శ్రీశైలంలో శ్రీభ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామిని దర్శించుకోవడం వలన పునర్జన్మ ఉండదని పేర్కొన్నారు అన్నారు. చక్కటి ఉపన్యాసం చేసిన ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులును దేవస్థానం తరుపున అమ్మవారి శేషవస్త్రంతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## మండలంలో 63 మి.మీ వర్షపాతం నమోదు

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో సింగరాయకొండ మండలంలో సోమవారం సాయంత్రం వరకు 63 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైనట్లు తాహసిల్దారు రవికుమార్ తెలిపారు. ఈ వర్షంతో చెరువులు, కుంటలలో ఓ మోస్తారు వర్షం చేరింది. రబీ సీజన్ ప్రారంభంలో ఈ వర్షం కొరవడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతన్నలు హర్షం వ్యక్తం చేశారు. మినుము, శనగ, వరి పంటలు సాగు చేసుకునేందుకు దుక్కులు దున్ని నారు పోసేందుకు అనుకూలంగా ఉంటుందని రైతులు తెలిపారు.

## చెరువుల తూములను పూడ్చిన ఇరిగేషన్ అధికారులు



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావంతో సోమవారం మండ లంలో వర్షాలు కురవడం ప్రారంభమయ్యాయి. చెరువులకు నీరు చేరుతుండడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇరిగేషన్ సూపర్వైజర్ రవి మండలంలోని బింగినపల్లి చెరువును పరిశీలించి, చెరువులోని రెండో నెంబర్ తూము పూర్తిగా దెబ్బతిని ఉండడంతో నీరు బయటకు వెళ్ళకుండా ఉండేందుకు అడ్డుకట్ట పోశారు. అదేవిధంగా చెరువులోని ఏడు తూములను పరిశీలించి చెరువులోనికి అధిక నీరు చేరినప్పుడు బయటకు వెళ్లకుండా ఉండేందుకు జెసిబి సాయంతో తూములను పూడ్చారు. పాలేరు, బిట్రగుంట సప్లై ఛానల్ ద్వారా చెరువులోనికి చేరే నీటికి అక్కడక్కడ అడ్డు కట్టలు పడి ఉండడంతో వాటిని తొలగించారు. విస్తారంగా వర్షాలు కురుస్తున్న సమయంలో రైతులు ఎదుర్కొబోయే సమస్యలను గుర్తించి వెంటనే ఇరిగేషన్ అధికారులను, గ్రామస్తులను అప్రమత్తం చేసిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణకు బిగినపల్లి గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బింగినపల్లి గ్రామపంచాయతీ, పెద్దన్నపాలెం గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

## నాగయ్య మృతి తీరని లోటు




దర్శి, మేజర్‌న్యూస్: అద్దంకి రోడ్డులో ఉన్న ఎన్ఎస్‌పి కాలనీలో లస్కర్‌గా పనిచేస్తూ రిటైర్మెంట్ అయిన మేదరమెట్ల నాగయ్య(65) మృతి తీరని లోటు అని సిపియం నాయకులు అన్నారు. ముండ్లమూరు గ్రామంలో తన నివాస గృహంలో ఆదివారం సాయంత్రంమృతి చెందారు. నాగయ్య మృతి చెందిన వార్త తెలిసిన వెంటనే దర్శి నియోజకవర్గం సిపిఐ పార్టీ కార్యదర్శి మాడపాకుల రమేష్ బాబు, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు జూపల్లి కోటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాచపూడి కరుణానిధి, జిల్లా సిపిఐ నాయకులు బోడాల వీరాంజనేయులు, మిలటరీ నాగేశ్వరరావు, హుటాహుటిన పోయి నాగయ్య పార్థీవదేహానికి ఏఐటియుసి జండా కప్పి, పూలమల వేసి ఘనంగా నివాళులర్పించారు. నాగయ్య మృతి యూనియన్‌కి తీరని లోటు అన్నారు. నాగయ్య కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆయన మృతికి సంతాపం తెలిపారు.

## పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలను జయప్రదం చేయండి : ఎంపీడీవో



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ఈనెల 16,17 తేదీలలో ఎమ్మెల్యే విజయ్ కుమార్ పర్యవేక్షణలో జరిగే పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఎంపీడీవో డి.సురేష్ బాబు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు, కార్యదర్శులతో సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి ఎంపీపీ బుడంగుంట విజయ అధ్యక్షత వహించగా కార్యక్రమాన్ని ఈవోఆర్డి యం.రమణమ్మ పర్యవేక్షించారు. మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద వివిధ పనుల నిమిత్తం ఐదు కోట్ల రూపాయలను కేటాయించారు. ఇందులో భాగంగా పంచాయతీ రాజు, ఆర్డబ్ల్యూఎస్, ఎన్ఆర్ఈజీఎస్ కింద సిమెంట్ రోడ్లు, సైడ్ కాలవలు, తదితర పనులకు ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈనెల 16 17 తేదీల్లో శంకుస్థాపన చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. 16న ఎండ్లూరు, గురువారెడ్డి పాలెం, కామేపల్లి వారిపాలెం, కొనగానివారిపాలెం, మంగమూరు, మైనంపాడు, గుడిపాడు, లక్ష్మీపురం, రుద్రవరం, సంతనూతలపాడు గ్రామాలలో ఆయా పనులకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ శంకుస్థాపన చేయనున్నారు. ఈనెల 17న మాచవరం, బొడ్డువారిపాలెం, చిలకపాడు,ఎనికపాడు, గుమ్మలంపాడు, వేములపాడు, మద్దులూరు, తక్కెళ్ళపాడు గ్రామాల్లో ఈ పనులను ఎమ్మెల్యే విజయ్ కుమార్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి దుంపా రమణమ్మ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామాల నాయకులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## మండలంలో భారీ వర్షం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో సోమవారం భారీ వర్షం కురిసింది. ఆదివారం అర్ధరాత్రి దాటాక 3గంటల సమయంలో ప్రారంభమైన వర్షం సాయం త్రం 6గంటల వరకు కొనసాగుతూనే ఉంది. మొత్తం మీద 100 మిల్లీమీటర్ల పైగా వర్షపాతం నమోదైంది. ఈ వర్షాల వల్ల భీమవరం, వీరేపల్లి, సుబ్బరాయుడు సత్రం, చాగొల్లు చెరువులకు కొంత నీరు వచ్చింది. వర్షం కొనసాగడంతో ఉలవపాడులో వీధులన్నీ దాదాపు నిర్మాను ష్యంగా కన్పించాయి. అత్యధికశాతం హొటల్లు, దుకాణాలు మూతపడ్డాయి.

## మద్యం దుకాణాలను లాటరీ ద్వారా ఎంపిక

పంగులూరు, మేజర్ న్యూస్: ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రైవేటు మద్యం దుకాణాలకు నేడు జిల్లా కేంద్రం బాపట్లలో కలెక్టర్ ద్వారా లాటరీ ద్వారా మద్యం దుకాణాలను కేటాయించారు. మండలంలోని పంగులూరు, ముప్పవరం, రేణింగవరం మూడు మద్యం దుకాణాలకు 67 మంది దరఖాస్తు చేశారు. సోమవారం తీసిన లాటరీలో గరిమిడి జగన్మోహనరావు, బాచిన భాను ప్రకాష్, జి ఆంజనేయులు కు మద్యం దుకాణాలు కేటాయించబడ్డాయి. దీంతో లాటరీలో విజేతలైన వైన్ షాప్ నిర్వాహకులు ఆనందోత్సాహాలతో సంబరాలు చేశారు. వైన్ షాపు ఏర్పాటు కోసం షాపులను సిద్ధం చేయనున్నారు. కూటమి ప్రభుత్వం మద్యం ధరలను తగ్గించి, పేదల కోసం నాణ్యమైన మద్యాన్ని తక్కువ ధరలకే అందజేయనున్నారు. దీంతో నూతనంగా ఏర్పాటయ్యే వైన్ షాపులలో తక్కువ ధరకే మద్యం అమ్మకాలు నిర్వహించ నుండడంతో మద్యం ప్రియులు ఎదురుచూస్తూ ఉన్నారు.



## శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్: సోమవారం ఉదయం తిరుమలలోని అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## ఓణీల వేడుకలో గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలోని 3వ వార్డ్ కౌన్సిలర్ ఇత్తడి సునీత - దినకర్ కుమార్తె ఓణీల బహుకరణ వేడుకలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కురిచేడు మండల టిడిపి అధ్యక్షులు పిడతల నేమిలయ్య, వివిద హెూదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు అవసరమైన వసతులు కల్పించాలి

### ఆలకూరపాడులో పునరావాస శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్



టంగుటూరు, మేజర్‌న్యూస్: భారీవర్షాల నేపథ్యంలో పునరావాస శిబిరాల్లో ఆశ్రయం పొందుతున్న ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. సోమవారం టంగుటూరు మండలంలోని ఆలకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస శిబిరాన్ని ఆమె సందర్శించారు. స్థానికంగా గుడిసెలలో ఉంటున్న 11 గిరిజన కుటుంబాలకు చెందిన 35 మందికి ఇక్కడ ఆశ్రయం కల్పిస్తున్నట్లు తహసిల్దార్ ఆంజనేయులు ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. వీరిలో 13 మంది పిల్లలు ఉన్నారని చెప్పారు. దీనితో బాధితులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. వారికి పెడుతున్న భోజనాన్ని ఆమె పరిశీలించి స్వయంగా వడ్డించారు. పునరావాస శిబిరంలోని వారికి ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చూడాలని కలెక్టర్ చెప్పారు. ఈ కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కూడా ఆమె పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్డిఓ కె.లక్ష్మీప్రసన్న, ఎంపీడీవో దేవసేన కుమారి, ఇతర అధికారులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్, జేసీ, డిఆర్వోను కలిసిన దామచర్ల సత్య



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను సోమవారం మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య మర్యాపూర్వకంగా కలిశారు. ప్రకాశం భవనంలోని కలెక్టర్ ఛాంబర్‌లో కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణను, డిఆర్వో శ్రీలతను కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేశారు. అనంతరం పలు విషయాలు మాట్లాడారు.

# పండుగ వాతావరణంలో 'పల్లె పండుగ'



మద్దిపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'పల్లె పండుగ' కార్యక్రమంలో గ్రామపంచాయతీల అభివృద్ధి కొరకు సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్, సోమవారం మద్దిపాడు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకి శంఖుస్థాపన చేసారు. ఏడుగుండ్లపాడు గ్రామానికి 20లక్షలు నిధులతో సిమెంట్ రోడ్స్, మద్దిపాడు గ్రామంలో 90 లక్షలు సైడ్ కాలువలు 30 లక్షలు సిసి రోడ్స్, వెల్లంపల్లి గ్రామంలో 20 లక్షలు సిసి రోడ్స్, తెల్లబాడు దొడ్డవరం గ్రామంలో 60 లక్షలు సిసి రోడ్లు, 20 లక్షలు నిధులతో సైడ్ కాలువలు, బసవన్నపాలెం గ్రామంలో 10 లక్షల నిధులతో రోడ్స్, 20 లక్షల నిధులతో సైడ్ కాలువలు, ఇనమనమెళ్ళూరు గ్రామంలో 20లక్షలు కాలువలు, 20లక్షల నిధులతో సిసి రోడ్స్, మొత్తము పనులకి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, ఎయంసి మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండవ రంగారావు, సీతారాంపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ గోపీచంద్, రెబ్బవరపు ప్రభాకర్, డిఆర్‌డిఎ పిడి వసుంధర, యంపిడిఓ వి.జ్యోతి, డిఇ కృష్ణమోహన్, సర్పంచ్ దాసరి శిల్ప సౌందర్య, మండవ హరిప్రసాద్, దాసరి రమేష్, మద్దిపాడు మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మద్దిపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కడియాల రఘు బాబు, నవులూరి శివకృష్ణ, మద్దిపాడు గ్రామ సర్పంచ్ మద్దిరాల వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కొణిజేటి శివకుమార్, వెల్లంపల్లి గ్రామ ఎంపీటీసీ అద్దేపల్లి దుర్గభవాని, సర్పంచ్ చిట్టిబోయిన అనిల్, కె.రామాంజనేయులు, మల్లిపెద్ది బాలకృష్ణ, అన్నాబత్తిన శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు, దొడ్డవరం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డేంపూడి శ్రీనివాసరావు, మల్లిపెద్ది రాజా, పవన్, ఇనమనమెల్లూరు సర్పంచ్ ఏకుల ఏడుకొండలు, ఎంపీపీ వాకా అరుణ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నైనాల భావన్నారాయణ, దొప్పా శేషయ్య, కొప్పోలు విశ్వనాథం, మండవ లక్ష్మీనారాయణ, మండవ గోవిందరాజులు, ఆర్ల రామాంజనేయులు, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: గ్రామాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా మండలం లోని పునుగోడు గ్రామంల ఎస్టీ కాలనీలో 30 లక్షలతో సీసీ రోడ్లు, గుండ్లపాలెం 80 లక్షలతో సీసీ రోడ్లు, ఏరువారిపల్లి గ్రామంలో 25 లక్షలతో కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలనలో సంక్షేమం పేరుతో రాష్ట్రంలో అభివృద్ధి మరిచారని విమర్శించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పల్లె పండుగ పేరుతో గ్రామాల అభివృద్ధికి నాంది పలికారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, డీఎల్డివో శ్రీనివాసరెడ్డి, పంచాయితీరాజ్ డీఈ శ్రీధర్ రెడ్డి, ఏఈ తిరుపాలయ్య, టీడిపి మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, ఓబుళరెడ్డి, బాలిరెడ్డి, రవీంద్రబాబు తదితరులు ఉన్నారు.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రానివ్వం

### భారీ వర్షాలతో పలు ప్రాంతాల్లో రోడ్లుపై నిలిచిన నీళ్లు

### నగరంలో పలు ప్రాంతాల్లో పర్యటించిన నగర కమిషనర్ వెంకటేశ్వరరావు






ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారీ వర్షాలతో నగర ప్రజలు జాగ్రత్తగా ఉండాలి, మీకు ఎలాంటి ఇబ్బంది రానివ్వమని నగర కమిషనర్ వెంకటేశ్వరరావు అన్నారు. భారీ వర్షాలతో నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై నిలిచిన వర్షపు ప్రాంతాల్లో కమిషనర్ వెంకటేశ్వరరావు పర్యటించారు. ట్రంక్ రోడ్, రిమ్స్, డిమార్ట్ ఎదురుగ మెయిన్ రోడ్‌పై వర్షపు నీరు ఉండటం, అలానే అక్కడి కాలువలో సరిగా నీటిపారుదల లేకపోవటం వలన గమనించి, నవోదయ స్కూల్ వెళ్లే దారిలో ఉన్న పురాతన కల్వర్టుని జేసిబి సహాయంతో తీసివేపించి నీరు కాలువల ద్వారా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. గుర్రం జాషువా కాలనీలో గల ప్రధాన కాలువకి ప్లాస్టిక్ చెత్త అడ్డుపడి మురుగు నీరు వర్షపు నీటితో కలిసి రోడ్ మీదకి వచ్చిన ప్రాంతంలో పర్యటించి చెత్తను తొలగించారు. రోడ్లపై ఎక్కడ నీళ్ళు నిలిచినా, డ్రైన్లల్లో చెత్త పేరుకపోయినా వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట మున్సిపల్ అధికార సిబ్బంది, టిడిపి నాయకులు ఉన్నారు.

# రాజ్యాంగానికి విరుద్ధంగా కూటమి ప్రభుత్వ పాలన: అశోక్ బాబు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన రాజ్యాంగానికి వ్యతిరేకంగా సాగుతున్నదని వేమూరు వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు విమర్శించారు. సోమవారం వేమూరులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలు అందించకుండా కేవలం కక్ష సాధింపులు,రాజకీయ వేధింపులకే పరిమితమైందని విమర్శించారు.కూటమి ప్రభుత్వ%శి% మూడున్నర నెలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను, నాయకులను జైలుకు పంపుతూ కక్ష సాధించే ధోరణిలో పని చేస్తుంది తప్ప తమను ఎన్నుకున్న ప్రజలకు మంచి చేద్దామని ఆలోచన లేకపోవడం దురదృష్టకరమన్నారు. కేవలం వైసీపీ నాయకులను టార్గెట్ గా చేసుకొని అక్రమ కేసులు బనాయిస్తూ వైసీపీ సానుభూతిపరులను భయభ్రాంతు లకు గురి చేస్తూ అరాచక పాలన చేస్తున్నదని దుయ్యబట్టారు.దళితుడైన మాజీ ఎంపీ



నందిగం సురేష్ పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిన విధానాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజలు అధికారాన్ని ఇచ్చింది సమర్థవంతమైన సంక్షేమ పాలన అందిస్తారని ఆలోచనతో అవకాశం ఇస్తే చంద్రబాబు నాయుడు దానిని దుర్వినియోగపరుస్తూ రాజ్యా ంగానికి వ్యతిరేకంగా పాలన చేస్తున్నారన్నారు. ఇటువంటి విధానాలు సరియైనవి కాదని ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని ప్రజలకు సుభిక్షమైన పాలన అందించాలని అశోక్ బాబు తెలియజేశారు.కూటమి ప్రభుత్వం పల్లె పండుగ పేరుతో గ్రామాల్లో సంబరాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నదని, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చే నిధులతో తామేదో గ్రామాలను బాగు చేస్తున్నాం అన్నట్లు చెప్పుకుంటు న్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో గత ఏడాది జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ 11 వందల కోట్లకు పైగా నిధులు తీసుకొస్తే, కూటమి ప్రభుత్వం లోని భాగస్వామి పవన్ కళ్యాణ్ తన మంత్రిత్వ శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన ఉపాధి పథకం నిధుల్లో కోత పెట్టి కేవలం నాలుగున్నర వేల కోట్లు మాత్రమే ఉపాధి పథకం నిధులు సాధించారని ఎద్దేవా చేశారు.తామేదో బాగు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నటువంటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమన దిశలోకి తీసుకు వెళుతుందని విమర్శించారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో హామీ ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ పథకాలలో ఇంతవరకు ఒక్కటికూడా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే అలవాటు చంద్రబాబు నాయుడు కు లేదని విమర్శించారు.ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారనిఅశోక్ బాబు హెచ్చరించారు.

## పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు ప్రారంభం



వేటపాలెం, మేజర్న్యూస్: మండలంలో నేటి నుండి పల్లె పండుగ పం చాయతీ వారోత్సవాలు నిర్వహిం చనున్నట్లు మండల పరిషత్ అభివృ ద్ధి అధికారి ఎం.రాజేష్ బాబు సోమ వారం మీడియా మాట్లాడారు. నేడు కొత్తపేట, చల్లారెడ్డి పాలెం పంచా యతీల్లో స్పెషల్ ఆఫీసర్, పంచాయితీ రాజ్ ఏఈ ఏస్.శేషయ్య ఆధ్వర్యంలో 16న దేశాయిపేట, వేట పాలెం, 19న బచ్చులవారిపాలెం పంచాయతీల్లో గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్యం శాఖ ఏఈ ఎన్.నాగరాజు ఆధ్వర్యంలో 17న రామన్నపేట సర్పంచ్ కె.రమణ, పంది ళ్ళపల్లి పంచాయతీల్లో ఐసిడిఎస్ సిడిపిఓ కె.ఉమా ఆధ్వ ర్యంలో 19న పాపాయిపాలెం, అక్కయ్యపాలెం పంచా యతీల్లో స్పెషల్ ఆఫీసర్ వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమానికి మం డలంలోని అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరినట్లు తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు మృతి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: చావలి,పెరవలి గ్రామాల ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి గాజుల శ్రీనివాసరావు సోమవారం ఆకస్మిక మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాసరావు గత వారం రోజులు క్రితం అనారోగ్యంతో ప్రైవేటు వైద్యశాలలో చేరారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.వేమూరు మండలం లోని,కుచ్చెళ్ళపాడు, చావలి,పెరవలి,పె రవలిపాలెం గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి గా ఈయన పనిచేశారు.ఆయన మృతి పట్ల చావలి సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు,ఎంపీడీవో శివన్నారాయణ, ఈ వో పి ఆర్ డి శేఖర్,పలు గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సంతాపం వెలిబుచ్చారు.

## నాణ్యమైన మద్యం మహిళలకు రక్షణ కల్పిస్తుందా...?



ఒంగోలు, మేజర్న్యూస్ : నాణ్యమైన మద్యం, అత్యంత చౌక ధరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తాం అనటం అత్యంత సిగ్గుచేటైన విషయం అని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, పివోడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి బి.పద్మ అన్నారు. సోమవారం మద్యం టెండర్ల లాటరీ స్థానిక అంబేద్కర్ భవన్లో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జరుగుతున్న సందర్భంలో మహిళా సంఘాలు నిరసన వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకున్న సంతోషంలో రాష్ట్ర ప్రజలకు దసరా కానుకగా చౌకైన రేట్లకు, నాణ్యమైన మద్యాన్ని ఇస్తానని మద్యం టెండర్లకు సిద్ధపడటాన్ని మహిళా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని అన్నారు. వెంటనే మద్యం పాలసీని వెనక్కి తీసుకోవాలని మద్య నిషేధం అమలుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలను పోలీసులు చెదరగొట్టి ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవిని, పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి బి.పద్మను అరెస్టు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ నిరసనలో ఐద్వా నాయకులు జి. ఆదిలక్ష్మి, యన్. మాలతి, బి పెద్ద గోవిందమ్మ, పివోడబ్ల్యు నాయకులు ఎస్.కె అమ్మాజీ, సుజాత, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, నాయకులు బి వీరాస్వామి, పిడిఎస్యు నాయకులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## 30 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం

నగరం, మేజర్న్యూస్: మండల పరిధిలోని మూడు గ్రామ పంచాయితీల్లో పల్లెపండుగ-పంచాయితీ వారోత్సవాలు నిర్వహించారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం పరిధిలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంజూరు చేసిన 30 లక్షల వ్యయంతో నిర్మాణం చేయనున్న మూడు పనులకు భూమి పూజ నిర్వహించారు. ఇందులో భాగంగా మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ పనుల ప్రారంభానికి భూమి పూజ గావించారు. ధూళిపూడి నార్త్లో 15 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి, తోటపల్లిలో 5 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి, పెద్దవరంలో 10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో రేపల్లె రెవెన్యూ డివిజనల్



అధికారి ఎన్. రామలక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. శ్రీనివాసరావు, మండల తహశీల్దారు జి. నాంచారయ్య, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధి హామీ పథకం కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## బాల బాలికలకు,బాలబాట బంగారు బాట

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మండల కేంద్రమైన వేమూరు గ్రామంలో బాలబాట అభివృద్ధి కార్యకర్తల నెల వారి సమావేశం స్థానిక కమ్యూనిటీ హాల్లో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్ప్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడారు.విద్య ద్వారా విముక్తి విద్య ఆర్థిక అభివృద్ధిని నిరోధిస్తుందని కార్ప్ సంస్థ వ్యవస్థాపకులు డా"పి.రంజన్ బాబు మరియు డాక్టర్ పి ఫ్రాంక్ విశ్వనాథం మరియుకార్ప్ డైరెక్టర్ మేరీ సూచనల మేరకు ఆంధ్ర తెలం గాణ రాష్ట్రాల బాల బాటలు స్థాపించి విద్య కు దూరమైన పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించి వారి భవిష్యత్తు కోసం గురుకుల పాఠశాలలు ఆంధ్ర పాఠశాల లు నవోదయ మోడ్రన్ స్కూల్ నందు చేర్పించి భవిష్యత్తులో వారికి బంగారు బాటలు వేస్తుందని అన్నారు. కార్యక్రమం లో కార్ప్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ అనిత మరియు ఉమా మహేశ్వరి పాల్గొని మాట్లాడుతూ కార్ప్ సంస్థ విద్య వైద్య సామాజిక రంగంలో అందరూ అభివృద్ధి చెందాలని ప్రస్తుతం పరిస్థితుల్లో యువకుల నుండి





వృద్ధుల వరకు అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు వారికి అవగాహన కల్పించాలని కార్ప్ సంస్థ ప్రథమ చికిత్స సి.పి .ఆర్ ప్రోగ్రాం నిర్వహించారు. పక్షవాతం,గుండెపోటు, పాముకాటు, కరెం ట్ షాక్ తగిలినవారిని ఎలా రక్షించాలి అనేక కార్యక్ర మాల్ని గురించి గ్రామస్తులకు తెలిపి చైతన్యపరిచారు. అనంతరం బాలబాట డి.ఓ లకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ఏ.సి . ఓ ఉదయ్ కిరణ్ బాలబాట డి.ఓ లు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మాజీ చైర్మన్ మునగాల సతీమణి మహాలక్ష్మి మృతి

రేపల్లె, మేజర్న్యూస్: రేపల్లె మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ మునగాల వెంకట సుబ్బారావు సతీమణి మహాలక్ష్మి ఆదివారం రాత్రి వారి స్వగృహంలో స్వర్గస్తులైనారు. వారి అకాల మరణానికి చింతిస్తు, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూ రాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, ప్రగాడసంతా పాన్ని రేపల్లె చేనేత సొసైటీ మాజీ అధ్యక్షులు పట్టెం శ్రీనివాసరావు, రేపల్లె పాత తాలూకా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమైక్య ప్రధాన కార్యదర్శి రాచ బత్తుని శ్రీనివాసరావు, పద్మశాలియ బహు త్తమ సంఘం అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట కాళేశ్వరరావు, కోశాధికారి జేవిస్ నాగరాజు, పద్మశాలి బహు త్తమ సంఘం మాజీ అధ్యక్షులు జీవి నాగేశ్వ రరావు, అడిగోపుల చాముండేశ్వర్ ప్రసాద్, శ్యామసుందర్రావు ఇసుకపల్లి చేనేత సొసైటి మేనేజర్ కె శోభన్ బాబు, పలువురు పద్మశాలి య సంఘాల నాయకులు సంతాపం తెలిపారు. ఆమె పార్థివ దేహం పై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు.



## ఘనంగా శ్రీశ్రీశ్రీ హజరత్ మహబూబ్ సుభాని స్వామి గంధ మహోత్సవం

గిద్దలూరు, మేజర్న్యూస్: మండలం కొండపేట గ్రామం నందు వెలసిన శ్రీశ్రీ హజరత్ మహబూబ్ సుభాని స్వాముల వారి గంధ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. సోమవారం స్వాములవారి 32వ ఉరుసు మహోత్సవం జరుగును. గిద్దలూరు పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు అందరు కుల మతాలకు అతీతంగా పాల్గొని ఈ ఉరుసు మహోత్సవమును జయప్రదం చేయవలసిందిగా దర్గా ముజావర్లు కోరారు.



## ప్రకాశం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించండి

### వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్




ఒంగోలు, మేజర్న్యూస్ : స్వర్ణ ఆంధ్ర విజన్ - 2047 ప్రణాళిక రూపకల్పనపై సోమవారం అమరావతి సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. వీసీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలోని కీలక రంగాలపైన దృష్టి సారించి జిల్లా అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలన్నారు. విజన్ ఆంధ్ర 2047లో భాగంగా జిల్లా విజన్ ప్రణాళికపై డ్రాఫ్ట్ డాక్యుమెంట్ను ఈ నెల 20వ తేదీ లోపు నివేదించాలని ఆదేశించారు. జిల్లా విజన్ ప్రణాళికలో నైపుణ్యాభివృద్ధి, రూరల్ డెవలప్మెంట్, ప్లానింగ్, అగ్రికల్చర్, సర్వీస్ సెక్టార్ వంటి రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి డాక్యుమెంట్ నివేదించాలని ఆదేశించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధించడానికి లక్ష్యాలను నిర్దేశించుకుని రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, తలసరి ఆదాయం పెరిగేలా డాక్యుమెంట్ రూపకల్పన ఉండాలన్నారు. ఈ వర్చువల్ సమావేశంలో ఒంగోలు కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వేంకటేశ్వర రావు, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఎడతెరువు లేకుండా వర్షాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం భారీ వర్షాల హెచ్చరికలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో జిల్లా అధికారులతో స్థానిక కలెక్టరేట్లో సోమవారం కలెక్టర్ సమావేశమయ్యారు. మండల స్థాయి అధికారులతోనూ వీక్షణ సమావేశం ద్వారా మాట్లాడారు.భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆర్డీవో కార్యాలయాల్లోనూ కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 18వ తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలతో మత్స్యకారులను సముద్రంలోకి వేటకు వెళ్ళనివ్వరాదని చెప్పారు. వేట కొరకు సముద్రంలోకి వెళ్లిన వారు తక్షణమే వెనుకకు వచ్చేలా మత్స్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సాగర్ మిత్రులకు తక్షణమే సమాచారం పంపాలన్నారు. సముద్రంలో మునగడానికి వచ్చే పర్యాటకులను తాత్కాలికంగా నిలిపివేయాలన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను చీరాల, బాపట్లలో ఉంచాలని డిఆర్ఓను ఆదేశించారు. 19వ తేదీ వరకు అధికారులు, ఉద్యోగులు ఎవరూ సెలవులు పెట్టరాదని, ఇప్పటికే సెలవుల్లో ఉంటే వారి సెలవులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతంలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలతో పునరావాస కేంద్రాలను ఎంపిక చేసుకోవాలన్నారు. అల్ప పీడనంతో ఎదురయ్యే విపత్తును




ఎదుర్కోవడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని చెరువులు, కాల్వల గట్లు బలహీనంగా ఉండి గండ్లు పడే ప్రాంతాలను జలవనరులశాఖ అధికారులు గుర్తించాలన్నారు. సమస్య పరిష్కారానికి తాత్కాలికంగా లేదా శాశ్వత మరమ్మత్తు పనులపై అంచనాలు రూపొందించి నివేదిక ఇవ్వాలన్నారు. వర్షాలకు లోతట్టు ప్రాంతాలు నీట మునిగితే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చూడాలన్నారు. నిత్యావసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. రహదారులపై చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలితే తక్షణమే తొలగించి పునరుద్ధరించడానికి యంత్రాలు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రొక్లైన్లు, జనరేటర్లు వంటివి ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటుకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, బాపట్ల చీరాల రేపల్లె ఆర్డీవోలు, ఉప కలెక్టర్ లక్ష్మీకుమారి, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ టెండర్ విజేతలు వీరే




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన అనగాని ఏడుకొండలు 43వ మద్యం దుకాణాన్ని లాటరీలో దక్కించుకున్నారు.ఈ మేరకు బాపట్ల ఎక్సైజ్ అధికారుల నుండి ధ్రువపత్రాన్ని అందుకున్నారు.ఈ కార్యక్రమంలో అనగాని వెంట యడ్ల జయశీలరావు,గాత్రం నారాయణ,కంభం సుధీర్,అనగాని ఏడుకొండలు,డొక్కు శ్రీనివాసరావు లు న్నారు.మద్యం పాలసీని మార్చి మరల మద్యం కాంట్రాక్టు దుకాణాల విధానానికి ప్రస్తుత కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేసింది.ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. అనంతరం సోమవారం లాటరీ పద్ధతిలో టెండర్ల ఎంపిక ప్రక్రియ కొనసాగించారు.ఈ క్రమంలో భట్టిప్రోలు మండలానికి సంబంధించిన 5 దుకాణాలకు 40.చలువాది రాంబాబు,41. బొరుగడ్డ వెంకట్రావు,42 బేతపూడి నాగ మనోహర్,43 అనగాని ఏడుకొండలు, 44.కనపర్తి జీవన్ లు లాటరీలు దుకాణాలు పొందినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.16 వ తేదీ నుండి మద్యం దుకాణాల్లో నాణ్యమైన మద్యం తగ్గింపు ధరల్లో అందుబాటులోకి వస్తాయన్నారు.

## వీధి వ్యాపారులు ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పురపాలక సంఘము లో మురుగు కాలువలపై రోడ్ల మార్జిన్లలో ఇరువైపులా వ్యాపారాలు చేస్తున్న వ్యాపారస్తులు ఆక్రమణ లను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని రేపల్లె మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు హెచ్చరించారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మురుగు కాలువలపై, రోడ్ల మార్జిన్ల నందు ఆక్రమిం చుకుని ఎలాటి వ్యాపారాలు చేయరాదని, ఆక్రమణల వలన తరచూ మురుగు కాలువలలో పూడికతీత తీయు టకు ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుచున్నదని కమిషన ర్ తెలిపారు. అందువలన వ్యాపారస్తులు, ప్రజలు, ఆక్ర మణదారులు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొల గించు కోవాలని లేనియెడల పురపాలక సంఘం వారు తీసుకు నే చర్యలకుబాధ్యులు గుదురని కమిషనర్ హెచ్చరించారు. ఆక్రమణదారులు మునిసిపల్ అధికారు లకు సిబ్బందికి సహకరించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## పల్లె పండుగతో అభివృద్ధికి శ్రీకారం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం గొరిగపూడిలో సోమవారం"పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు" ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకటలలిత మల్లేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం చుట్టిందని చెప్పారు.మన పల్లెల అభివృద్ధికి బాట పడుతున్నదన్నారు.గ్రామసభల్లో ఆమోదించిన పనులకు సంబంధించిన పనులు నేటి నుంచి ప్రారంభం కానున్నాయని తెలిపారు.పల్లె పండుగ-ప్రగతికి అండగా వారోత్సవాలలో భాగంగా నిర్మించనున్న అంతర్గత సిసి డ్రైన్స్, మెటల్ రోడ్లకు నిధులు మంజూరు అవుతాయన్నారు.ఈ సందర్భంగా గొరిగపూడిలో నిర్మించ తలపెట్టిన క్యాటిల్ షెడ్ కు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గరికపాటి. మల్లిక, ఎంపిటీసీ సభ్యులు వి.పున్నయ్య, ఎంపీడీవో ఎస్.వి.రమణ, ఈవోపిఆర్డీ టి.ఊహరాణి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శివ పార్వతి,వార్డు సభ్యులు,స్థానిక నాయకులు, పంచాయతీ,గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపనలు: టీడీపీ నేత అనగాని శివ ప్రసాద్

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని టిడిపి నేత అనగాని శివప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా మొదటి రోజు సోమవారం రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలోని బాబాజీ పాలెం, ఆముదాల పల్లి, గ్రామాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి శివప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామాలలో మౌలిక వసతులు, సీసీ రోడ్లు, త్రాగునీటి సమస్యలు, ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. మరో అతిథి రేపల్లె ఆర్డీవో ఎన్. రామలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గ్రామ ప్రజలు సద్వినిగా పంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా బాలాజీ పాలెం, ఆముదాలపల్లి గ్రామాలలో సిసి రోడ్లకు



శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, ఎంపీపీ మోపిదేవి హరినాథ్, తాసిల్దార్ షాకీర్ పాషా, ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, మెరైన్ బోట్లు అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడు బొమ్మిడి రామకృష్ణ, తాత ఏడుకొండలు, కుమారస్వామి, ఎంపీటీసీ నాజర్ ఖాన్, ఎన్. పున్నారావు, స్థానిక సర్పంచ్ నజీర్ అహ్మద్, టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు ఖాదర్ బాబు, ఇమ్రాన్ ఖాన్, జిలాని, రబ్బాని, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తుఫాను షెల్టర్‌ను పరిశీలించిన సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ సోమవారం ఉలవపాడు మండలంలో పర్యటించారు. ఉలవపాడు మండలం కరేడు గ్రామ పంచాయతీలోని బాలకోటయ్య సంఘంలోని తుఫాన్ షెల్టర్‌ను ఆమె పరిశీలించారు. బాల కోటయ్య సంఘం, మర్రిచెట్టు సంఘం ప్రాంతాలను ఆమె పరిశీలించారు. భారీ వర్షాలు మరింతగా పెరిగితే తీసుకోవలసిన జాగ్రత్తలపై రెవెన్యూ అధికారులతో సబ్ కలెక్టర్ మాట్లాడారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆమె సూచించారు. అల్పపీడన ప్రభావం ఈ నెల 17 వరకు మం



డలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందని, అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సబ్ కలెక్టర్ వెంట తహశీల్దార్ వి.లావణ్య, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## మేజర్ పంచాయతీ కార్యదర్శిగా అరవింద బాధ్యతలు



పామూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పామూరు పట్టణ మేజర్ పంచాయతీ కార్యదర్శిగా జీవి అరవింద సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పామూరు పట్టణ మేజర్ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న వి. బ్రహ్మానందరెడ్డి బదిలీల్లో భాగంగా సిఎస్ పురం పంచాయతీకి బదిలీ కాగా కనిగిరి మండలం చల్లగిరిగల పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న జీవి అరవింద బదిలీలో భాగంగా మేజర్ పంచాయతీ కార్యదర్శిగా వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ ప్రజలు, సర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది, ఉన్నతాధికారుల అందరి సహకారంతో సమన్వయంతో మేజర్ పంచాయతీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పంచాయతీ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## కార్యదర్శి అరవిందకు సన్మానం

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణ మేజర్ పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన జీవి. అరవిందను పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ రత్నకుమార్ అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. సోమవారం పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జూనియర్ అసిస్టెంట్ రత్నకుమార్ ఆధ్వర్యంలో పంచాయితీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.



## డ్రైనేజ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్



చీరాల, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫానుగా మారటం వలన ఉదయం నుంచి కురుస్తున్న వర్షానికి చీరాల పట్టణంలో సోమవారం కురిసిన వర్షం పట్టణంలో రోడ్లపై నీళ్ళు నిలవకుండా మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా డ్రైనేజీలను నేరుగా పరిశీలించి వాటి ద్వారా వర్షం నీరు ఎప్పటికప్పుడు మళ్ళించే ప్రక్రియ చేపట్టారు. కుందేరు, మసీదు సెంటర్లో మురుగు కాలువలను కమిషనర్ పరిశీలించి సిబ్బందికి సూచ నలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శానిటరి మేస్త్రిలు, సెక్రటరీలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి లక్ష విరాళం



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి హనుమంతుని పాడు మండలం నారాయపల్లికి చెందిన బుర్రి గురవయ్య ఒక లక్ష రూపాయలు విరాళాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి సోమవారం అందజే శారు. వైద్యశాల అభివృద్ధికి విరాళం అం దజేసిన దాత గురవయ్యను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపి మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య తదితరులు ఉన్నారు.

## మా ఊరిలో రోడ్డు వేయండి

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని సిద్దినపాలెం గ్రామంలోని రోడ్డు వేయాలని ఒక యువకుడు కోరాడు. గత కొన్ని సంవత్సరాలగా కురుస్తున్న వర్షాలు వల్ల ప్రధాన రహదారి నుంచి గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ వరకు రోడ్డు బురదతో కూడుకుని ఉంటుందని తద్వారా ఆ దారిన వెళ్లే పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు కూడా పాఠశాలకి వెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నారని చెప్పుకొచ్చాడు. గ్రామస్తులు వాహన చోదకులు రాకపోకలకు కూడా తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు రోడ్డు వేసేలా చర్యలు తీసుకోవాలని సిద్దినపాలెంకు చెందిన ఆ యువకుడు విజ్ఞప్తి చేశాడు.